జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,

దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 12 సంచిక 262 విశాఖపట్నం మంగళవారం 08 జూన్ 2021 8 పేజీలు వెల : 5.00


# 18సం.లు దాటిన ప్రతిఒక్కరికీ ఉచిత వ్యాక్సిన్:మోడీ

## ఇకపై కేంద్రమే వ్యాక్సిన్‌లను కొనుగోలు చేసి రాష్ట్రాలకు అందజేస్తుంది:మోడీ




న్యూఢిల్లీ, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: ఇకపై కేంద్రమే కంపెనీల నుంచి వ్యాక్సిన్ కొనుగోలు చేసి రాష్ట్రాలకు అందజేస్తుందని, వ్యాక్సినేషన్ బాధ్యత ఇకపై కేంద్రమే పూర్తిగా తీసుకుంటుందని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టం చేశారు. దేశ ప్రజల ఉద్దేశించి సోమవారం మోదీ మాట్లాడుతూ ఉచితంగా దేశ ప్రజలందరికీ వ్యాక్సిన్ ఇస్తామని ప్రధాని మోదీ అన్నారు. జూన్ 21 నుంచి రాష్ట్రాలకు వ్యాక్సిన్ సరఫరా చేస్తామని తెలిపారు. జూన్ 21 నుంచి 18 ఏళ్లు నిండిన వాళ్లందరికీ వ్యాక్సిన్ అందిస్తామని చెప్పారు. 75 శాతం వ్యాక్సిన్ డోసులను కేంద్రమే రాష్ట్రాలకు అందిస్తుందని ప్రధాని మోదీ వివరించారు. 25 వ్యాక్సిన్ డోసులు ప్రైవేటు ఆస్పత్రులు కొనుగోలు చేయొచ్చని తెలిపారు. ఇకపై రాష్ట్రాలు వ్యాక్సిన్ల కోసం ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. దేశంలో ప్రస్తుతం ఏడు కంపెనీలు వివిధ దశల్లో వ్యాక్సిన్ ఉత్పత్తి చేస్తున్నాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మరో మూడు కంపెనీలు వ్యాక్సిన్ ట్రయల్స్ కొనసాగుతోందని తెలిపారు. కరోనా సెకండ్ వేవ్‌తో దేశ ప్రజల పోరాటం కొనసాగుతోందని అన్నారు. ఈ మహమ్మారి కారణంగా అనేక మంది ఆత్మీయులను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక ప్రపంచం ఎప్పుడూ ఇలాంటి మహమ్మారిని చూడలేదని తెలిపారు. కరోనా సెకండ్ వేవ్ కారణంగా ఏప్రిల్‌లో దేశంలో మెడికల్ ఆక్సిజన్ డిమాండ్ ఊహించని స్థాయిలో పెరిగిపోయిందని.. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం సర్వశక్తులను ఒడ్డిందని ప్రధాని మోదీ అన్నారు. తక్కువ సమయంలోనే మెడికల్ ఆక్సిజన్ ఉత్పత్తిని **(మిగతా 2లో..)**

# పీడియాట్రిక్ వార్డుల అభివృద్ధికి.. ఎంత ఖర్చయినా వెనుకాడొద్దు

## ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి



అమరావతి, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కరోనా వైరస్ నివారణ చర్యలపై సోమవారం సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, కోవిడ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా.. గర్భిణులు, చిన్నపిల్లల కోవిడ్ చికిత్సపై సీఎం జగన్ దృష్టి సారించారు. యుద్ధ ప్రాతిపదికన పిల్లల వార్డుల అభివృద్ధికి, మెడికల్ కాలేజీల్లో పీడియాట్రిక్ వార్డుల అభివృద్ధికి ఆదేశించారు. వార్డుల అభివృద్ధికి ఎంత ఖర్చయినా వెనుకాడొద్దని స్పష్టం చేశారు. అత్యుత్తమ పీడియాట్రిక్ కేర్ సెంటర్ల ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. చిన్నపిల్లల కోసం 3 కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, విశాఖ, కృష్ణా-గుంటూరు, తిరుపతి ప్రాంతాల్లో పీడియాట్రిక్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దాదాపు రూ. 180 కోట్ల చొప్పున ఒక్కో ఆస్పత్రి నిర్మాణానికి.. ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

# ఈనెల 20 వరకు కర్ఫ్యూ పొడిగింపు




అమరావతి, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్న కర్ఫ్యూను పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జూన్ 20 వరకు కర్ఫ్యూను పొడిగించింది. జూన్ 10 తర్వాత ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 వరకు కర్ఫ్యూ సడలింపు సమయం పెంచారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రభుత్వ కార్యాలయాలు పని చేయనున్నాయి. కోవిడ్ నివారణ చర్యలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. సమీక్షకు డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని, కోవిడ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు హాజరయ్యారు. ప్రస్తుతం అమల్లో ఉన్న కర్ఫ్యూ గడువు ఈ నెల 10తో ముగియడంతో ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై ఉన్నతాధికారులతో సమీక్షించిన సీఎం వైఎస్ జగన్.. మరో పది రోజులపాటు కర్ఫ్యూ పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.



## జగన్ మినహా అన్ని రాష్ట్రాల సీఎంలకు రఘురామ లేఖ

ఢిల్లీ, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: ఎంపీ రఘురామకృష్ణ ఇప్పుడు దేశవ్యాప్తంగా ఓ సంచలనంగా మారుతున్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను మీడియా సమావేశాల్లో తప్పుబట్టారు. అయితే రఘురామ అరెస్ట్ తర్వాత ఆయనకు సుప్రీంకోర్టు బెయిలిచ్చింది. ఆయనకు సుప్రీంకోర్టు కొన్ని షరతులు విధించింది. మీడియా సమావేశాలు నిర్వహించకూడదని చెప్పింది. అయితే రముురామ కోర్టు షరతులకు లోపడి ఏపీ ప్రభుత్వంపై తనదైన శైలిలో మరో పంథాలో పోరాటాన్ని సాగిస్తున్నారు. తన అరెస్ట్, తదనంతర పరిణామాలను వివరిస్తూ అన్ని రాష్ట్రాల సీఎంలకు రఘురామ లేఖ రాశారు. జగన్ తప్ప అన్ని రాష్ట్రాల సీఎంలకు రఘురామ లేఖలు రాయడం గమనార్హం. పోలీసులు తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన విషయాన్ని లేఖలో ఆయన ప్రస్తావించారు. జగన్ బెయిల్ రద్దు చేయాలని సీబీఐ కోర్టులో పిటిషన్ వేసినందుకే.. కక్ష సాధింపులో భాగంగా తనను **(మిగతా 2లో..)**

# ఏపీలో కొత్తగా 4,872 కరోనా కేసులు

అమరావతి, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: గత 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 64,800 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 4,872 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. నిన్న ఒక్కరోజే కరోనా బారిన పడి 86 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 11,552 కు చేరింది. గడిచిన 24 గంటల్లో 13,702 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 16 లక్షల 37 వేల 149 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఏపీలో ఇప్పటివరకు 1,98,56,521 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,14,510 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. గత 24 గంటల్లో జిల్లాల వారీగా నమోదైన కరోనా కేసుల వివరాలు.. శ్రీకాకుళం- 166, విజయనగరం- 207, విశాఖ- 189, తూ.గో- 810, ప.గో- 160, కృష్ణా- 175, గుంటూరు- 374, ప్రకాశం- 447, నెల్లూరు- 232, చిత్తూరు- 961, అనంతపురం- 535, కర్నూలు- 212, వైఎస్ఆర్ జిల్లా- 404 కేసులు నమోదయ్యాయి.

| S.No | District | Positives Last 24 Hrs | Total Positives | Total Active Cases | Total Recovered | Total Deceased |
|---|---|---|---|---|---|---|
| 1 | Anantapur | 535 | 145195 | 2927 | 141297 | 971 |
| 2 | Chittoor | 961 | 201329 | 15224 | 184716 | 1389 |
| 3 | East Godavari | 810 | 239512 | 24827 | 213673 | 1012 |
| 4 | Guntur | 374 | 154344 | 7354 | 145995 | 995 |
| 5 | YSR Kadapa | 404 | 98493 | 3618 | 94311 | 564 |
| 6 | Krishna | 175 | 93055 | 9288 | 82757 | 1010 |
| 7 | Kurnool | 212 | 118034 | 3301 | 113965 | 768 |
| 8 | Nellore | 232 | 121446 | 10044 | 110544 | 858 |
| 9 | Prakasam | 447 | 111625 | 13031 | 97761 | 833 |
| 10 | Srikakulam | 166 | 112060 | 5390 | 106040 | 630 |
| 11 | Visakhapatnam | 189 | 142031 | 7694 | 133359 | 978 |
| 12 | Vizianagaram | 207 | 76233 | 2885 | 72739 | 609 |
| 13 | West Godavari | 160 | 146959 | 8927 | 137097 | 935 |
| | **Total AP Cases** | **4872** | **1760316** | **114510** | **1634254** | **11552** |
| 14 | Other States | 0 | 2461 | 0 | 2461 | 0 |
| 15 | Other Countries | 0 | 434 | 0 | 434 | 0 |
| | **Total** | **4872** | **1763211** | **114510** | **1637149** | **11552** |

# ఆనందయ్య 'కె' మందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్




అమరావతి, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: ఆనందయ్య కె మందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆనందయ్య కె మందును నిపుణుల బృందం పరిశీలించిందని.. కె మందును పంపిణీ చేయొచ్చని హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది. కంటి చుక్కల మందుపై రెండు వారాల్లో నివేదిక అందించాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈనెల 21కి కోర్టు వాయిదా వేసింది. కాగా, నెల్లూరు జిల్లా గొలగమూడిలో ఆనందయ్య మందు పంపిణీని ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ రోజు ప్రారంభించారు. రోజుకి 2 వేల నుంచి 3 వేలమందికి ఆనందయ్య మందు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. కేవలం సర్వేపల్లితోనే ఆనందయ్య మందు ఆగిపోదు. త్వరలోనే ఇతర జిల్లాలకూ ఆనందయ్య మందు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే కాకాణి తెలిపారు.

# 45 ఏళ్లు పైబడిన అందరికీ వ్యాక్సినేషన్: సుచరిత




గుంటూరు, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: నలభై ఐదేళ్లు పైబడిన ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ అందిస్తున్నామని హోంమంత్రి మేకతోటి సుచరిత అన్నారు. సోమవారం ఆమె ఏటుకూరులో వ్యాక్సినేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అర్హత ఉన్న అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా కేవలం రెండేళ్లలోనే లబ్ధిదారుల ఖాతాల్లో రూ.లక్షా 31 వేల కోట్లు వేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేశామని, ఎన్నికల్లో ఇచ్చిన 95 శాతం హామీలను నెరవేర్చామని తెలిపారు. "గతంతో పోలిస్తే క్రైమ్ రేట్ చాలా తగ్గింది. చిత్తూరు ఏడేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిని వ్యక్తికి 7 నెలల్లోనే.. ఉరిశిక్ష పడేలా చేసిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుంది. టీడీపీ హయాంలో రిషితేశ్వరి హత్య జరిగితే ఏం చేశారో అందరికీ తెలుసు. దిశ చట్టం కింద 500 కేసుల్లో శిక్షలు ఖరారు చేశాం. విశాఖలో కర్ఫ్యూ సమయంలో బయటికొచ్చిన యువతి వద్ద పాస్ లేదు. అనుమతి పత్రాలు లేకపోవటంతో కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసిన తర్వాత కూడా పోలీసులతో వాదన పెట్టుకుంది. సోషల్ మీడియాలో వచ్చినవే నిజాలు అనుకోకూడదని" మంత్రి సుచరిత అన్నారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# గుడివాడ - కంకిపాడు ప్రధాన రహదారి నిర్మాణానికి శంఖుస్థాపన

- ఎంపీ బాలశౌరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న మంత్రి కొడాలి నాని
- గుడివాడ నియోజకవర్గంలో రెండేళ్ళలో రూ. 337.66 కోట్ల అభివృద్ధి
- 1.27 లక్షల లబ్దిదారులకు రూ.149 కోట్ల సంక్షేమం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 7: గుడివాడ నియోజకవర్గంలో గత రెండేళ్ళ కాలంలో రూ.337.66 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, సంక్షోభంలో సంక్షేమానికి కూడా అత్యధిక ప్రాధాన్యమిచ్చామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. సోమవారం కృష్ణాజిల్లా గుడివాడలో మంత్రి కొడాలి నాని మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలో డ్రైన్ల నిర్మాణానికి రూ.23.39 కోట్ల నిధులు, జలజీవన్ మిషన్ నిధులు రూ. 110.57 కోట్లు, నియోజకవర్గానికి రూ. 82 లక్షల ప్రత్యేక నిధులు, పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి రూ. 46.36 కోట్లు, నాడు – నేడులో భాగంగా స్కూల్స్ అభివృద్ధికి రూ. 11.67 కోట్లు, ఆర్ అండ్ బీ నిధులు రూ.47,02 కోట్లు, మెడికల్ సబ్ సెంటర్ల నిర్మాణానికి రూ. 4 కోట్లు, రైతుభరోసా కేంద్రాల నిర్మాణానికి రూ. 8. 27 కోట్లు, గ్రామ సచివాలయాల నిర్మాణానికి రూ. 15.20 కోట్లు, పీఎంజేఎస్ రోడ్ల నిర్మాణానికి రూ. 11.06 కోట్లు, గుడివాడ ఏరియా ప్రభుత్వాసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటుకు రూ.40 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే దీర్ఘకాలంగా ఎన్నికల హామీకే పరిమితమవుతూ వస్తున్న గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టిసారించామని తెలిపారు. సీఎం జగన్మోహనరెడ్డిని కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగా రూ.32.50 కోట్ల ప్రభుత్వ నిధులను మంజూరు చేశారని తెలిపారు. అంతేగాక గుడివాడ – కంకిపాడు ప్రధాన రహదారి అద్వానంగా తయారైందని, ఈ రోడ్డు నిర్మాణానికి రూ. 16.10 కోట్లను మంజూరు చేయించానని చెప్పారు. గుడివాడ ఏరియా ప్రభుత్వాసుపత్రిలో ఎన్టీఆర్ హయాంలో నిర్మించిన పురాతన భవనం శిథిలమైందని, దీని స్థానంలో కొత్త భవనం నిర్మించేందుకు రూ.10.30 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. వీటిలో కొన్ని పనులు పూర్తికాగా, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు.

# విపత్కర సమయంలో ప్రజలపై పన్నుల భారము మోపకండి

డా. యం.సురేష్ బాబు , అధ్యక్షులు, ఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్

అనంతపురం, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో ఒకవైపు కరోనా చావులు మరోవైపు వ్యాపారాలు లేక, ఉపాధి లేక, అభివృద్ధి కుంటుపడింది. అన్ని రంగాలు మందగమనంతో వెళుతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో ప్రజలపై మరింత పన్నుల భారం మోపి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తమ వికృత రూపాన్ని చాటుతున్నాయి. ఇప్పటికే పెట్రోలు డీజిల్ ధరలు వంద దాటి వేగం తగ్గకుండా పెరుగుతూనే ఉంది, వంట గ్యాసు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయి. ఇప్పుడు ఆస్తి పన్ను పెంచి సామాన్య మరియు మధ్య తరగతి ప్రజలకు శరాఘాతంగా మారింది. ఏపీ ప్రభుత్వం ఆస్తి పన్ను చట్టాన్ని సవరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2021-22 నుంచి రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా ఆస్తి పన్ను లెక్కించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 5 మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేస్తూ రూపొందించిన ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదించగా.. కొత్త నిబంధనలను గెజిట్‌లో నోటిఫై చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వం ఇప్పటివరకు ఏడాది అద్దె ప్రాతిపదికన ఆస్తి పన్నును లెక్కిస్తోంది. ఇకపై రిజిస్ట్రేషన్ విలువ సవరించిన ప్రతిసారి ఆ మేరకు ఆస్తి పన్ను పెరగనుంది. రిజిస్ట్రేషన్ విలువ ఆధారిత పన్ను 10 శాతం కంటే ఎక్కువ ఉంటుందని ప్రభుత్వం వెల్లడించింది.తాజా ఉత్తర్వులతో రాష్ట్రంలోని నగరపాలక, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో ఆస్తి పన్ను భారీగా పెరగనుంది. అద్దె ప్రాతిపదికన ఆస్తి పన్నుకు బదులుగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు నిర్ణయించిన ఆస్తి విలువ (రిజిస్ట్రేషన్ విలువ) ఆధారంగా పన్ను విధించే కొత్త విధానం అమల్లోకి వచ్చింది. నివాస భవనాలకు రిజిస్ట్రేషన్ విలువలో 0.10 శాతానికి తగ్గకుండా. 0.50 శాతానికి మించకుండా పన్ను ఉంటుంది. వాణిజ్య భవనాలకు కనిష్ఠంగా 0.20 శాతం. గరిష్ఠంగా 2.0 శాతం పన్ను ఉంటుంది. ఈ పన్ను శాతం ఎంతుండాలన్నది స్థానిక నగరపాలక, పురపాలక సంస్థలే నిర్ణయించుకుంటాయి. ఒక నగరం లేదా పట్టణం మొత్తానికి పన్ను శాతం ఒకటే ఉంటుంది. నివాస భవనాలకు నిర్ణయించిన పన్ను శాతం, వాణిజ్య భవనాల కంటే తక్కువే ఉండాలి. మరోవైపు ఖాళీ స్థలాలకు పురపాలక సంస్థల్లో ఆస్తి విలువలో 0.20 శాతం, కార్పొరేషన్లలో 0.50 శాతం పన్ను విధిస్తారు. ఆ స్థలాల్లో చెత్త, వ్యర్థాలు ఉంటే.. దాన్ని తొలగించే వరకు మున్సిపాలిటీల్లో 0.10 శాతం, కార్పొరేషన్లలో 0.25 శాతం చొప్పున అదనంగా జరిమానా వేస్తారు. ఆస్తి పన్ను నిర్ధారించే క్రమంలో అక్రమ కట్టడాలకు 25 నుంచి 100 శాతం జరిమానా విధించనున్నారు. కొత్తగా సవరించిన చట్టం ప్రకారం ధార్మిక, విద్య, వైద్య, సాంస్కృతిక కట్టడాలకు ఆస్తి పన్ను మినహాయించారు. సైనికులు, మాజీ సైనికుల గృహాలకు కూడా ఆస్తి పన్ను నుంచి వెసులుబాటు కల్పించారు. 375 చదరపు అడుగుల లోపు భవనాలకు వార్షిక ఆస్తిపన్ను రూ.50గా నిర్ధారించారు. అంతేకాదు, భవన నిర్మాణ శైలి ఆధారంగా ఆస్తి విలువ ఖరారు చేయనున్నారు. ఆర్ సీసీ, రేకులు, పెంకులు, నాపరాళ్లు, పూరిళ్లకు వేరువేరుగా వర్గీకరణ ఆధారంగా చేసుకొని ఆస్తి పన్ను నిర్ణయించనున్నారు. హేతుబద్దంగా లేని పెంపుదలను నిలిపివేయాల్సిందిగా ఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డా. యం. విరూపాక్ష రెడ్డి, అధ్యక్షులు డా. యం. సురేష్ బాబు, కోశాధికారి బి నాగేంద్ర ప్రసాద్. గౌతమ్ బుద్ధా కార్మిక సమాఖ్య నాయకులు దామోదర్, చాంద్ బాషా, వి. సురేష్ కుమార్ యాదవ్ తదితరులు విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు

# పీకేతో కాంగ్రెస్ కు ఊపు..?

ఒక్కో సందర్భంలో అవకాశం తొంగి చూస్తుంది. అపాయమూ పొంచి ఉంటుంది. ఆచితూచి వ్యవహరించి అవకాశాన్ని అందిపుచ్చుకుంటే కష్టాల నుంచి గట్టెక్కవచ్చు. అధికారానికి బాటలు వేసుకోవచ్చు. ప్రస్తుతం కాంగ్రెసు పార్టీకి అవకాశమూ, అపాయమూ రెండు కలగలిసి కనిపిస్తున్నాయి. 2014 నుంచి ప్రారంభమైన పార్టీ పతనం తాజాగా సాగిన అయిదు రాష్ట్రాల ఎన్నికలతో పతాక స్థాయికి చేరింది. దీంతో సొంతంగా అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకూ అధిష్ఠానం లోకువై పోయింది. అగ్రనాయకత్వం మాటలను పెడచెవిన పెట్టి తమకు గిట్టని వారిని పూర్తిగా అణచివేసేందుకు ముఖ్యమంత్రులు స్వయంగా పూనుకుంటున్నారు. దీని ప్రభావం పార్టీలో తీవ్రస్థాయి అసమ్మతికి దారి తీస్తోంది. ఈ సందర్భాన్ని ఏఐసీసీనాయకత్వం సద్వినియోగం చేసుకుంటే కాంగ్రెసు పార్టీ ప్రక్షాళన సాధ్యమవుతుంది. ఒకవేళ బ్యాలెన్స్ తప్పితే ఆయా ప్రభుత్వాలు కుప్పకూలే ప్రమాదమూ ఉంది.నాయకులు తల ఎగరవేసే ధోరణి కాంగ్రెసులో ఈ రోజు కొత్త కాదు. ఐరన్ లేడీ ఇందిరాగాంధీకే ఈ సమస్య తప్పలేదు. జనతాపార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెసు పాలించేది. అప్పట్లో రాష్ట్ర పర్యటనకు వచ్చిన అధినేత్రికి కనీస మన్నన దక్కకుండా అప్పటి కాంగ్రెసు ముఖ్యమంత్రి వ్యవహరించారనేది పార్టీలో ఇప్పటికీ చెప్పుకుంటారు. తాజాగా పంజాబ్, రాజస్తాన్, ఛత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రులు కూడా అధినేత్రి సోనియా గాంధీని చిన్న చూపు చూస్తున్నారనేది పార్టీ వర్గాల సమాచారం. ముగ్గురు ముఖ్యమంత్రులనూ అసమ్మతి వెంటాడుతోంది. సీఎం ల నియంతృత్వ ధోరణి ఇందుకు కారణమనేది ఎక్కువ మంది అంగీకరిస్తున్న సత్యం. అయినా వారు లెక్క చేయడం లేదు. సమన్వయంతో పనిచేయమని అగ్రనాయకత్వం చెబుతుంటే ముఖ్యమంత్రులు బేఖాతరు చేస్తున్నారు. దీనిని అధిష్టానం ఎలా డీల్ చేస్తుందన్నదే ప్రశ్న. నిజానికి ముగ్గురు ముఖ్యమంత్రులు పాత తరానికి ప్రతినిధులే . అమరీందర్ సింగ్, అశోక్ గెహ్లాట్, భూపేశ్ బాఘెల్ ముగ్గురూ తాము పట్టిన కుందేటి కి మూడే కాళ్లంటున్నారు. అసమ్మతిని అదుపు చేయడమో , లేదా సొంత ముఖ్యమంత్రులపైనే చర్యలకు ఉపక్రమించడమో చేస్తే తప్ప ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెసు పార్టీ వ్యవహారాలు చక్కబడేలా కనిపించడం లేదు. ఏ పార్టీకి అయినా పవర్ లో లేని సమయం పరీక్షా కాలం. అధికారంలో ఉంటే అంతా మాట వింటారు. లేకపోతే తోక జాడిస్తారు. ఇప్పుడు జరుగుతున్నది అదే. కాంగ్రెసు పార్టీకి ఇంతకంటే పోయేదేమీ లేదు. కఠినంగా వ్యవహరించి కట్టుతప్పిన వారిపై వేటు వేయడం మొదలు పెట్టాలని కాంగ్రెసు వాదులు కోరుకుంటున్నారు. అప్పుడే పార్టీ శ్రేణులకు స్పష్టమైన సందేశం పంపినట్లవుతుంది. ఇటువంటి వ్యవహారాల్లో ఇందిర చాలా దృఢంగా వ్యవహరించేవారు. కాంగ్రెసు సీనియర్ నాయకుల సిండికేట్ ను ఆమె ఒంటి చేత్తో తుత్తునియలు చేశారు. ఆ తర్వాత పార్టీలో ఎన్ని వర్గాలున్నా ఆమె మాటను జవదాటే పరిస్థితి ఉండేది కాదు. ఆ స్ఫూర్తిని తీసుకుంటూ పార్టీలో పునర్వ్యవస్థీకరణకు పూనిక వహించాలనేది పార్టీలో వినవస్తున్న డిమాండ్. పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్ పెద్ద నాయకుడే కానీ వృద్ధతరం. తానే చెప్పినట్లు ఇదే అతని చివరి పదవీకాలం కావచ్చు. ఇంకా పార్టీలో పాత తరంపైనే ఆధారపడి గెలవాలను కోవడం అత్యాశ. అలాగే రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ కూడా పాత తరం ప్రతినిధే. నూతన నిర్మాణం కోసం త్యాగాలు చేసేందుకు వారిరువురూ సిద్దంగా లేరు. పైపెచ్చు తమకు పోటీదారులు అనుకున్నవారిని అణచివేసే యత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇక ఛత్తీస్ గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ పైతం సహచర మంత్రి దేవ్ సింగ్ తో గిల్లికజ్జాలతో అధిష్ఠానాన్ని చికాకు పరుస్తున్నారు. అధిష్టానం చూస్తూ ఊరుకుంటే పరిస్తితి చేజారిపోవచ్చు. వీరితో పడలేని వారంతా బీజేపీ, ఇతర ప్రత్యర్థి పార్టీలను ఆశ్రయిస్తే కాంగ్రెసులో ఎదగాల్సిన భవిష్యత్ నాయకులకు కొరత ఏర్పడుతుంది.ఇతర పార్టీల నుంచి కాంగ్రెసుకు ఇప్పుడిప్పుడే సంకేతాలు వస్తున్నాయి. 2024 నాటికి ఎన్డీఏకు వ్యతిరేకంగా బలమైన కూటమి నిర్మించేందుకు అంతా కలవాలనే ప్రతిపాదనలు మొగ్గ తొడుగుతున్నాయి. అయితే నాయకత్వ బాధ్యత కాంగ్రెసుకు అప్పగించేందుకు కొన్ని సమస్యలున్నాయి. ప్రతిపక్షాల్లో ఉన్న మమత, పవార్ వంటి నాయకులు ఈ సందర్భాన్ని తమకు అనుకూలంగా మలచుకోవాలని చూస్తున్నారు. కాంగ్రెసును వేదికగా వాడుకోవాలని భావిస్తున్నారు. కానీ ఆ పార్టీకి సారథ్యం ఇవ్వాలనుకోవడం లేదు. బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పడే జట్టుకు అనుసంధాన కర్తగా కాంగ్రెసు ఉంటే చాలనుకుంటున్నారు. దీనికి కాంగ్రెసు అధిష్ఠానం త్యాగాలకు సిద్ధం కావాలి. ముందుగా పార్టీని బలోపేతం చేసుకుంటే మిగిలిన పార్టీలు కాంగ్రెసు చుట్టూ చేరకతప్పదు. 2023నాటికైనా పార్టీ పూర్తిగా ప్రక్షాళన చేసుకుని రాష్ట్రాల్లోనూ యువనాయకత్వాన్ని ఏర్పాటు చేసుకోగలిగితే కాంగ్రెసుతో జత కూడేందుకు ప్రాంతీయ పార్టీలు ఉత్సాహ పడతాయి. ఏదేమైనా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారిక బాధ్యతలు ఉండవు. సాహసిస్తే పార్టీ పునర్నిర్మాణానికి ఇదే సరైన సమయం. ఇందిరా గాంధీ తన కాలంలో ఇటువంటి సాహసోపేత నిర్ణయాలకు పెట్టింది పేరుగా నిలిచారు. అనేక మంది పెద్ద నాయకులను పక్కన పెట్టి తన విధేయులకు పీఠం వేశారు. పక్కాగా ఫలితాలనూ రాబట్టారు.

## జగన్ మినహా అన్ని రాష్ట్రాల సీఎంలకు రఘురామ లేఖ

(మొదటి పేజీ తరువాయి)

అరెస్ట్ చేయించారని రఘురామకృష్ణరాజు తెలిపారు. ఈ విషయంపై పార్లమెంట్‌లో తనకు మద్దతిచ్చేలా వారి ఎంపీలకు సూచించాలని సీఎంలను కోరారు. రాజద్రోహం సెక్షన్‌ను తొలగించేలా అసెంబ్లీల్లో తీర్మానం చేసి.. కేంద్రానికి పంపాలని సీఎంలకు రాసిన లేఖలో రఘురామ కోరారు.

## 18సం.లు దాటిన ప్రతిఒక్కరికీ ఉచిత వ్యాక్సిన్

(మొదటి పేజీ తరువాయి)

పెంచుకున్నామని తెలిపారు. మహమ్మారి కట్టడి చేసేందుకు ఏ ఒక్క అవకాశాన్ని వదల్లేదన్న ప్రధాని మోదీ.. కరోనాను ఎదుర్కొనేందుకు వ్యాక్సిన్ ఒక్కటే మార్గమని మరోసారి స్పష్టం చేశారు.దేశంలో కరోనాపై పోరాడేందుకు వ్యాక్సిన్లు ఎంతగానో తోడ్పడుతున్నాయని అన్నారు. 2014లో తాము అధికారంలోకి వచ్చేనాటికి వ్యాక్సిన్ తయారీలో దేశం ఎంతో వెనుకబడి ఉందని ఈ విషయంలో తాము తీసుకున్న నిర్ణయాల కారణంగా పరిస్థితి ఎంతగానో మెరుగైందని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. ఒక ఏడాది కాలంలోనే రెండు వ్యాక్సిన్లను అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. వ్యాక్సిన్లను అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ దేశాలకు భారత్ ఏ మాత్రం తీసిపోదని నిరూపించామని అన్నారు. కేసులు తక్కువగా ఉన్న సమయంలోనే వ్యాక్సిన్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని వ్యాక్సిన్ తయారు చేసే వారికి ప్రోత్సహించామని గుర్తు చేశారు.

**ఈ శతాబ్దంలోనే ఇది అత్యంత ఘోరమైన విషాదం**

కరోనా వైరస్ గడిచిన వందేళ్లలో వచ్చిన అతిపెద్ద మహమ్మారని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గతంలో ఇలాంటిది చూడలేదని, అనుభవించలేదని చెప్పారు. ఈ శతాబ్ధంలోనే ఇది అత్యంత ఘోరమైన విషాదం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం సెకండ్ వేవ్ తర్వాత మొదటి సారి ఆయన జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా.. " కరోనా వచ్చిన తర్వాత దేశంలో వైద్య రంగాన్ని బలోపేతం చేశాం. రెండో వేవ్ వచ్చిన తర్వాత ఆక్సిజన్ డిమాండ్ విపరీతంగా పెరిగింది. గతంలో ఎప్పుడూ ఇలాంటి డిమాండ్ రాలేదు. విమానాలు, రైళ్ల ద్వారా ఆక్సిజన్ సరఫరా చేశాం. కోవిడ్ నిబంధనలను అందరూ పాటించాలి. మాస్క్, భౌతిక దూరం పాటించాలి. వ్యాక్సిన్ రక్షణ కవచం లాంటిది. వ్యాక్సిన్ తయారు చేసే సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా తక్కువగా ఉన్నాయి. విదేశాల నుంచి వ్యాక్సిన్ తెచ్చుకోవటం కఠినతరంగా ఉండేది. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు. దేశంలో వందశాతం వ్యాక్సినేషన్‌కు ప్రణాళికలు రూపొందించాం. ఇందుకోసం మిషన్ ఇంద్రధనస్సును రూపొందించాం. ఇప్పుడు వ్యాక్సినేషన్ వేగవంతంగా జరుగుతోంది. వ్యాక్సినేషన్ వేగవంతం చేసే సమయంలోనే రెండో వేవ్ వచ్చింది. రెండు మేడిన్ ఇండియా వ్యాక్సిన్లను ప్రారంభించాం. కరోనాను ఎదురిస్తామనే విశ్వాసం అందరికీ ఉండాలి.తక్కువ సమయంలోనే మన శాస్త్రవేత్తలు సఫలమయ్యారు. 23 కోట్ల మందికి ఇప్పటి వరకు వ్యాక్సినేషన్ వేశాం. వ్యాక్సిన్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశాం. వ్యాక్సిన్ తయారు చేసే సంస్థలకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది. మౌలిక సదుపాయాలతోపాటు భారీగా నిధులు కూడా కేటాయిస్తాం. మరో 3 వ్యాక్సిన్ల ట్రయల్స్ తుదిదశలో ఉన్నాయి. వివిధ దేశాల్లో ఉన్న వ్యాక్సిన్ల కొనుగోలు. కొంతమంది పిల్లలపై ఆందోళన వ్యక్తం చేశారు. నేజిల్ వ్యాక్సిన్‌పైనా పరిశోధనలు జరుగుతున్నాయి. ఇది సఫలమైతే పిల్లలకు సంబంధించిన వ్యాక్సినేషన్‌పైనా పరిశోధనలు జరుగుతాయి. ప్రపంచంలో చాలా తక్కువ దేశాల్లో వ్యాక్సినేషన్ ప్రక్రియ జరిగింది. వ్యాక్సినేషన్ కార్యక్రమానికి సంబంధించి డబ్ల్యూహెచ్ఓ నిబంధనలు పాటిస్తున్నాం. సీఎంల సమావేశంలో వచ్చిన సలహాలు, సూచనలు పాటించాం.కరోనా వల్ల ఇబ్బంది పడేవారికే ప్రధానంగా వ్యాక్సిన్లు వేశాం. కరోనా రెండోదశ వచ్చేలోపు ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు వ్యాక్సినేషన్ ప్రారంభించకపోతే పరిస్థితి ఎలా ఉండేదో ఊహించలేం. వైద్యులకు వ్యాక్సిన్ వేయడం వల్లే పరిస్థితి మెరుగ్గా ఉంది. వైద్యులు లక్షలాదిమంది ప్రాణాలను కాపాడారు . ఈ మధ్య అనేక సూచనలు, డిమాండ్లు మా ముందుకు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ఎందుకు కొనుగోళ్లు చేసే అవకాశం ఇవ్వట్లేదని ప్రశ్నించారు. లాక్‌డౌన్ విషయంలో రాష్ట్రాల డిమాండ్‌ను అంగీకరించాం. వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని వికేంద్రీకరించాలని రాష్ట్రాలు కోరాయి. మా పరిధిలో ఉన్న అంశాలు కేంద్రం ఎందుకు జోక్యం చేసుకుంటోందని ప్రశ్నించాయి. దేశంలోని మీడియాలో ఓ వర్గం ఇలాంటి డిమాండ్లపై ప్రచారం చేశాయి. మే 1 నుంచి వ్యాక్సిన్ల పంపిణీకి సంబంధించి రాష్ట్రాలకే ప్రాధాన్యత. వ్యాక్సిన్ల విషయంలో రాష్ట్రాలకే పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలనే డిమాండ్ ఉంది " అని అన్నారు.

## పాపం.. చిరాగ్ పాశ్వాన్

పాట్నా, జూన్ 7,:తండ్రి మరణించిన తర్వాత పార్టీని మరింత బలోపేతం చేయాలని భావించిన చిరాగ్ పాశ్వాన్ ఆశలు నెరవేరేటట్లు కన్పించడం లేదు. చిరాగ్ పాశ్వాన్ ను ఇప్పుడు బీజేపీ కూడా పట్టించుకోవడం లేదు. రామ్ విలాస్ పాశ్వాన్ ఎన్డీఏకు బలమైన మద్దతుదారుగా ఉండేవారు. ఆయన ప్రతి కేబినెట్ లో మంత్రిగా ఉండేవారు. గత కేబినెట్ లో కూడా ఆయనకు మోదీ చోటు కల్పించారు. కానీ ఆయన మరణం తర్వాత చిరాగ్ పాశ్వాన్ వేసిన తప్పటడుగు రాజకీయంగా పార్టీకి ప్రమాదకరంగా మారింది.బీహార్ ఎన్నికల్లో లోక్ జన్ శక్తి పార్టీ ఒంటరిగా పోటీ చేసింది. జేడీయూ చీఫ్ నితీష్ కుమార్ పై ఆగ్రహంతో చిరాగ్ పాశ్వాన్ బీహార్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేశారు. కేవలం జేడీయూ అభ్యర్థులున్న చోట ఆయన పోటీకి దిగారు. ఎన్డీఏ కూటమి నుంచి వైదొలుగుతున్నానని ప్రకటించినా తాను బీజేపీ?కి విధేయుడేనని ప్రకటించుకున్నారు. ప్రచారంలో మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. కానీ ఎన్నికలలో జేడీయూను దెబ్బకొట్టిన చిరాగ్ పాశ్వాన్ తాను సాధించింది కూడా ఏమీ లేదులోక్ జన్ శక్తి పార్టీ కేవలం ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఒక స్థానంలో విజయం సాధించింది. తన తండ్రి మంత్రి పదవిని ఇస్తారని చిరాగ్ పాశ్వాన్ ఆశలు పెట్టుకున్నారు. అయితే తిరిగి ఎన్డీఏలో చిరాగ్ పాశ్వాన్ చేరేందుకు చేసిన ప్రయత్నాలను నితీష్ కుమార్ సమర్థవంతంగా అడ్డుకోగలిగారు. ఆయనను చేర్చుకోవడానికి వీలు లేదని బీజేపీ అధినాయకత్వానికి అల్టిమేటం ఇచ్చారు. బీజేపీ చిరాగ్ పాశ్వాన్ పట్ల కొంత సానుకూలంగా ఉన్నప్పటికీ నితీష్ కుమార్ గట్టిగా పట్టుబట్టడంతో ఆ ప్రయత్నాలను విరమించుకుంది.దీంతో చిరాగ్ పాశ్వాన్ రాజకీయ భవిష్యత్ పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఇక తన పార్టీ తరుపున గెలిచిన ఒకే ఒక్క ఎమ్మెల్యే కూడా జేడీయూలో చేరి పోవడం చిరాగ్ పాశ్వాన్ కు దెబ్బేనని చెప్పాలి. బీజేపీ పెద్దలను కలసినా పెద్దగా ప్రయోజనం కన్పించడం లేదు. చిరాగ్ పాశ్వాన్ ఆర్జేడీ వైపు మొగ్గు చూపుతున్నారన్న వార్తలు వస్తున్నాయి. మొత్తం మీద తండ్రి రాజకీయ వారసత్వాన్ని సరైన ఎత్తుగడలు లేక చిరాగ్ పాశ్వాన్ రాజకీయంగా ఇబ్బందులు పడుతున్నారనే చెప్పాలి



## ప్రకాశం జిల్లా అభివృద్ధికి జర్నలిస్టులు సహకరించండి:జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

ఒంగోలు,జూన్7(ప్రజాపాలన ప్రతినిధి ):ప్రకాశం జిల్లా అభివృద్ధికి జిల్లాలోని జర్నలిస్టులు తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కోరారు. సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో ఎపీయూడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు సారథ్యంలో వివిధ ఛానల్స్ కు సంబంధించిన స్టాఫ్ రిపోర్టర్లు నూతన కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాత్రికేయులనుద్దేశించి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో మీడియా పాత్ర చాల ప్రాధాన్యత కలిగివుండాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. చీరాల,కందుకూరు ప్రాంతంలో జర్నలిస్టులకు వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు నాయకులు కలెక్టర్ ను కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఇటీవల కరోనా తో మృతి చెందిన జిల్లాలోని పలువురు జర్నలిస్టుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కలెక్టర్ ను ఐవి సుబ్బారావు కోరారు. కలెక్టర్ తప్పక సహాయం చేస్తామన్నారు.

## ఈనెల 9వ తేదీ నుంచి ప్రభుత్వ డాక్టర్ల సమ్మె




ఒంగోలు,జూన్7(ప్రజాపాలన ప్రతినిధి ):తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించని కారణంగా ఈ నెల 9వ తేదీ నుంచి సమ్మె నిర్వహిస్తున్నట్లు సీనియర్, జూనియర్ రెసిడెంట్ డాక్టర్లు సోమవారం ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఆరోజు నుంచి విధులకు హాజరు కాబోమని స్పష్టం చేశారు. ఆరోగ్య బీమా, పరిహారం కల్పించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వైద్యులు ఆరోపించారు. జూనియర్ రెసిడెంట్ డాక్టర్లకు కొవిడ్ ప్రోత్సాహకాలు ఇవ్వాలని డిమాండ్చేశారు. ఆసుపత్రుల్లో భద్రతా ఏర్పాట్లు మరింత పెంచాలని కోరారు. -స్టైఫండ్ లో టీడీఎస్ కట్ చేయకూడదని వైద్యుల స్పష్టం చేశారు. ఈ నెల 9న కోవిడ్ యేతర సేవలను కూడా బహిష్కరణ బహిష్కరిస్తామన్నారు. ఈ నెల 10 న కోవిడ్ సంబంధ విధులను కూడా బహిష్కరిస్తామన్నారు. ఈ నెల 11న కోవిడ్ యేతర అత్యవసర సేవలు కూడా చేయమని ప్రభుత్వానికి తెలిపారు. ఈ నెల 12 న కూడా కోవిడ్ సంబంధ అత్యవసర సేవలు కూడా బహిష్కరిస్తామని చెప్పారు. న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు తమ లేఖలో డిమాండ్ చేసారు.

# సీతారామపురం సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తా:కార్పొరేటర్ జడా వెంకటేష్

ఒంగోలు,జూన్7(ప్రజాపాలన ప్రతినిధి ): ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని 27వ డివిజన్ సీతారామపురం సమస్యలపై కార్పొరేటర్ జడ వెంకటేష్ సానుకూలంగా స్పందించారు. డివిజన్ పరిధిలోని సీతారామ పురం కొండమిట్ట ప్రాంతంలోఆయన పర్యటించారు. స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు విచ్చేసిన కార్పొరేటర్ తో తమ సమస్యలను వివరిస్తూ, మంచి నీటిని ఇరవై నిమిషాలపాటు మాత్రమే విడుదల చేస్తున్నారని, మంచినీరు ఇంటి అవసరాలకు సరిపోవడం లేదని విన్నవించుకొన్నారు. ఈ సందర్భముగా స్థానిక భాజప, అటల్ సేన మీడియా ఇంచార్జి ధనిశెట్టి రాము మాట్లాడుతూ, గతంలో అందరికీ విడుదల చేస్తున్నట్లే ఇక్కడకూడా 45నిమిషాలపాటు మంచినీటిని వదిలేవారని, ఆ సమయంలో అందరూ మంచినీటి నిల్వ చేసుకొనే బిందెలు, గాబులు కడుగటం వలన ఆ వాడుక నీరు రోడ్లపై కాలువలు కట్టేవని, దానిని చూసిన అధికారులు వీరు మంచినీరు ఎక్కువై బయటకు వదలివేస్తున్నారని భావించి నీటి విడుదల సమయం 45 నుండి 20 నిమిషాలకు కుదించారని దాంతో ఈ ప్రాంత ప్రజలకు నీటి కొరత ఏర్పడినదని తెలిపారు. దీనికంతటికీ కారణం రోడ్లు వేసి సైడు కాలువలు నిర్మించక పోవడమే నని వివరించారు. కాలువలు లేకపోవడం వలన ఇళ్ళలోని వాడుకనీరు రోడ్లపై చేరి కాలువలు మాదిరి వీధులన్నీ రొచ్చుగ తయారౌచున్నాయని, దీనిపై గతంలోనూ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలోనూ అర్జీ ఇచ్చామని, ఆ అర్జీకి ఎలాంటి స్పందన కార్పోరేషన్ అధికారుల నుండి కానరాలేదని తెలిపారు. మీ హయంలో ఈ సమస్య తీరితే మీ పేరు 27వ డివిజన్ ప్రజల మనస్సుల్లో శాశ్వతంగా నిలచి పోతుందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన కార్పోరేటర్ వారం రోజుల్లో మీ సమస్యకు చరమగీతం పాడుతానని హామి ఇచ్చారు.స్థానిక ప్రజలు వెంకటేష్ కు ధన్యవాదములు తెలిపారు.



## ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలన్నదే జగనన్న కల:కందుకూరు శాసన సభ్యుడు మానుగుంట మహీధర రెడ్డి



కందుకూరు,జూన్7(ప్రజాపాలన ప్రతినిధి ):రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనేదే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కల అని, అందుకోసం ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఘనంగా ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. సోమవారం ఉలవపాడు మండల కేంద్రంలో ఆయన ఇళ్లపట్టాలు పంపిణీ చేసారు. జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇళ్ళు లేక పేదలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా చూశారని, తన స్వానుభవంతో పేదలకు స్వంత ఇల్లు అందించడమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి పెట్టుకున్నారన్నారు. అందులో భాగంగా అధికారం చేపట్టిన తరువాత నవరత్నాలు పథకం ఏర్పాటుచేసి ప్రతిఒక్క పేదవాడికి ఇళ్ళు ఇచ్చే కార్యక్రమం చేపట్టారన్నారు. పట్టా పొందిన ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణం జరపాలని కోరారు. అందుకు సంబంధించిన ఆర్థిక సహాయం ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి చెప్పారు. మండల తహశీల్దార్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమం లో అధికారుతోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఉలవపాడు మండలం రాజుపాలెం వద్ద సోమవారం వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కందుకూరు, జూన్7(ప్రజాపాలన ప్రతినిధి ):ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలం రాజుపాలెం వద్ద వాహనం ఢీకొని సోమవారం ఒక వ్యక్తి మృతిచెందారు. మృతుడు చాగొల్లు గ్రామానికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తిని ఏపీ 26ఎజెడ్ 1499వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారాన్ని అందుకున్న ఉలవపాడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతిని వివరాలు తెలుసుకునే పనిలో ఉన్నారు.



## పథకాల అమలు చర్యలు వేగవంతం:ఎంపిడివో విజయశేఖర్

కందుకూరు,జూన్7(ప్రజాపాలన ప్రతినిధి ):ప్రభుత్వం నిర్దేశించిన పలు పథకాలను వేగవంతంగా అమలు చేసేందుకు క్షేత్ర స్థాయిలో నివహించాల్సిన పనులను త్వరితగతిన పూర్తిచేసి త్వరగా నివేదికలు ఇవ్వాలని ఎంపిడివో విజయశేఖర్ కోరారు. సోమవారం ఉదయం పలు పథకాలకు సంబంధించి ఆయన సమీక్షించారు.కందుకూరు మండలము లోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు ,వెలుగు ఎ.పి.యం లు, సి.సి. లతో పాటు వాహనమిత్ర ,వై.యస్.ఆర్. చేయూత , జగనన్న తోడు ,వై.యస్. ఆర్. భీమా మరియు వై.యస్ ఆర్. పెన్షన్ కానుక తదితర సంక్షేమ కార్యక్రమముల పై సమీక్ష నిర్వహించారు. వాహన మిత్ర పథకం కోసం దరఖాస్తు చేసుకొనుటకు ఈ రోజు సాయంత్రము లోపు అర్హులు అయిన అందరికీ దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించాలని, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొన్న వారి అర్జీలు ను వెంటనే పరిశీలించి పూర్తి చేయవలసినదిగా ఆదేశించిచారు.వై .యస్. ఆర్. చేయూత దరఖాస్తులను తర్వగాపరిశీలన పూర్తి చేసి అర్హులందరికీ లబ్ది చేకూర్చాలని వెల్లడించారు. కందుకూరు మండలము లోని చేయూత పథకము క్రింద 1658 మంది మహిళ లకు లబ్ది చేకూరునుందని తెలియజేశారు. జగన్న తోడు పథకము ద్వారా చిరు వ్యాపారులు 214 మంది లబ్దిదారులకు స్త్రీ నిధి మరియు బ్యాంకు ల ద్వారా ఆర్థిక సహాయము అందించాడానికి వెంటనే చర్యలు తీసుకోనవలసినదిగా ఆదేశించారు.వై యస్. ఆర్. పెన్షన్ కానుక ద్వారా అర్హులందరికీ పెన్షన్ మంజూరు కొరకు చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయము ల వారీగా సమీక్ష చేసి పురోగతిలో వెనుక బడిన సచివాలయ సిబ్బంది పనితీరును మెరుగు పరచుకోవలసినదిగా ఆదేశించారు.



# నాటుసారా స్థావరాలపై సెబ్ అధికారుల దాడులు



మార్కాపురం,జూన్7(ప్రజాపాలన ప్రతినిధి ):మార్కాపురం సెబ్ యూనిట్ లోని గిద్దలూరు స్టేషన్ పరిధిలోకొమరోలులో అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లలోని ఆరు టన్నుల ఇసుకను అధికారులు పట్టుకున్నారు. యర్రగొండపాలెం స్టేషన్ పరిధిలోని సంగం తాండ అటవీ ప్రాంతంలో నాటుసారా బట్టీలపై దాడులు జరిపి 20లీటర్ల సారాను సీజ్ చేశారు. 2000వేల సారా ఊటను ధ్వంసం చేశారు. అలాగే కంభం స్టేషన్ పరిధిలో అర్ధవీడు మండలం మొహిద్దీన్ పురం అటవీ ప్రాంతంలో 800లీటర్ల నాటు సారా ఊట, దర్శి స్టేషన్ పరిధిలో పలుకురాళ్ల తాండ అటవీ ప్రాంతంలో 40లీటర్ల నాటు సారాయి సీజ్ చేసి, 300లీటర్ల సారా ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడులలో గిద్దలూరు సిఐ సోమయ్య, ఎస్ఐ మహబూబ్ వలి, యర్రగొండపాలెం, కంభం, దర్శి ఎస్ఐ లు దుర్గ, శ్రీనగేష్, పోలారావు,, మార్కాపురం ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఆవులయ్య, సిబ్బంది పాల్గొన్నారు. ఈరోజు లిమార్కాపురం %ాజుదీ% యూనిట్లి లోని లిగిద్దలూరు స్టేషన్లి పరిధిలో లికొమరోలులోలి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లి2 ట్రాక్టర్లు, 6 టన్నుల ఇసుక సీజ్లి చ ే య ి ం డ ి ం జరిగింది.ఎర్రగొండపాలెం స్టేషన్లి పరిధిలో లిసంగం తాండలి అటవీ ప్రాంతంలో నాటుసారా బట్టీల పై దాడులు జరిపి లి20 లీటర్ల నాటు సారాయి సీజ్ చేసి, 2000 లీటర్ల సారా ఊటనులి ధ్వంసం చేయడం జరిగింది. అలాగే లికంభం స్టేషన్లి పరిధిలో అర్ధవీడు మండలం లిమొహిద్దీన్ పురంలి అటవీ ప్రాంతంలో లి800 లీటర్ల సారా ఊటలి , లిదర్శి స్టేషన్లి పరిధిలో లిపలుకురాళ్ళ తాండలి అటవీ లిప్రాంతంలో40 లీటర్ల నాటుసారాయి సీజ్ చేసి, 300 లీటర్ల సారాఊటలి ధ్వంసం చేయడం జరిగింది.ఈ దాడులలో గిద్దలూరు సి.ఐ సోమయ్య, ఎస్.ఐ మహబూబ్ వలీ, ఎర్రగొండపాలెం, కంభం, దర్శి ఎస్.ఐలు దుర్గ, శ్రీ నగేష్, పోలారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని మార్కాపురం ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఆవులయ్య గారు తెలిపారు.

# సైకిల్ ను ఢీకొన్న బైక్ వ్యక్తి మృతి



వేటపాలెం, జూన్ 7, ప్రజాపాలన ప్రతినిధి: వేటపాలెం బైపాస్ రోడ్ నాలుగు రోడ్ల కూడలి వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పోలీసులు కథనం ప్రకారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి వేటపాలెం గ్రామానికి చెందిన గాజుల యుగంధర్ కుమార్(32) గా గుర్తించడం జరిగిందన్నారు. మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. అలాగే సైకిల్ ను ఢీ కొట్టి ప్రమాదానికి కారణమైన ఇద్దరు వ్యక్తులు బైక్ పై పారిపోవటానికి ప్రయత్నించగా వారిని గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారన్నారు. వేటపాలెం ఎస్ఐ కె కమలాకర్ మాట్లాడుతూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.




## పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

అంబేడ్కర్ రాజనీతి మూవ్మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నాం. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాకులు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్గా చేరడం వల్ల మన సమస్యలను మనమే సాధించుకొవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.**

1. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్ట 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక వర్గం పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.

ఈ ప్రతిపాదలను అంగీకరించే ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లో సభ్యులుగా చేరి సమాజంలోని అందరికి అవగాహన కల్పించి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

**రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.**
**ఈ కమిటీలలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.**
**అ కమిటీలలో కనీసం ఏడు కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిథ్యం కలిగివుంటుంది**
**అసక్తి ఉన్నవారు సంప్రదించగలరు**

**ఆంధ్రప్రదేశ్**
డా॥ ప్రత్యూష సుబ్బారావు కన్వీనర్, 9030644440
డా॥ పి. పరమ శివన్, 9440077239
యం. కమలాకర్ రావు, 9393921011
సొంటి నాగరాజు, 9959488555
హనుమంత్రావు

**తెలంగాణ**
అరెపల్లి రాజేందర్, స్టేట్ వర్కింగ్ కన్వీనర్, 9440918371
ఉప్పు సత్యనారాయణ,8688300704
మల్లెల రామనాథం, 9346939481
డి. గోవర్ధన్, 9963300551

Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs, నిశాంత్ బహుజన
డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ 8008840506
దూలపల్లి వాణి
గుంజి నరసింహా రావు 7995914086
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs

జై భీమ్... జై ఫూలే... జై భారత్

# ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 08, జూన్ 2021


# 5జీ పై భయాందోళనలు

ప్రపంచ ప్రజానీకాన్ని అనుసంధానించటంలో... భారీ పరిమాణంలో వుండే డేటాను సైతం రెప్పపాటున బదిలీ చేయటంలో వినూత్న పోకడలు పోతుందంటున్న అయిదో తరం వైర్‌లెస్ సాంకేతికత(5జీ టెక్నాలజీ) అతి త్వరలో దేశంలో అడుగుపెట్టబోతోంది. దాని పనితీరును నిపు ణులు ఇప్పటికే ప్రాథమికంగా పరీక్షించారు. నెట్‌వర్క్ సంస్థలు, మొబైల్ ఫోన్ తయారీ సంస్థలు సంసిద్ధంగా వున్నాయి. మన దేశంలో ఈ ఏడాది ఆఖరుకల్లా అది విస్తరించటం మొదలవుతుంది. వచ్చే ఏడాదంతా 5జీ కోలాహలవే వినిపించబోతోంది. ఈ నేపథ్యంలో సుప్రసిద్ధ బాలీవుడ్ నటి, పర్యావరణవేత్త జుహీ చావ్లా ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ అందరిలోనూ చర్చనీయాంశమవుతోంది. పౌరుల ఆరోగ్యంపై ఆ సాంకేతికత తీవ్ర ప్రభావం చూపే అవకాశము న్నదని, పర్యావరణానికి సైతం అది హానికరం కాగలదని ఆమె వాదన. అలాగని అత్యాధునిక సాంకేతికత అమలును తాను వ్యతిరేకించటం లేదంటున్నారు. పర్యవసానాలపై అధ్యయనం చేయ కుండా ప్రవేశపెట్టడంపైనే తనకు అభ్యంతరమని వివరిస్తున్నారు. 5జీ కోసం సెల్ టవర్లలో, ఫోన్లలో వాడే సాంకేతికత, వాటినుంచి వెలువడే రేడియేషన్ మనుషులకూ, పశు పక్ష్యాదులకూ తీవ్ర హాని కలిగించగలదని నమ్మడానికి తగిన కారణాలున్నాయని ఆమె చెబుతున్నారు. కొత్త సాంకేతికతతో పాటే సంశయాలూ వ్యాపిస్తాయి. విద్యుత్ దీపాలు వచ్చినప్పుడు ప్రాణాలకు ముప్పు కలుగుతుందన్న భయంతో అనేక గ్రామాలు చాన్నాళ్లు వాటికి దూరంగా వుండి పోయాయని చరిత్ర చెబుతోంది. మన దేశంలో మాత్రవే కాదు...ప్రపంచమంతటా ఈ ధోరణి కన బడుతుంది. బ్రిటన్, అమెరికా, స్విట్జర్లాండ్ వంటిచోట్ల ఏడెనిమిదేళ్లుగా అనేకులు 5జీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది మనుషులకు మాత్రమే కాక, మొత్తంగా జీవరాశులకు ముప్పు తెస్తుందని వాదిస్తున్నారు. ఇలా అంటున్నవారిలో శాస్త్రవేత్తలు సైతం వుండటం సాధారణ పౌరుల్లోని భయాం దోళనలను మరింత పెంచుతున్నాయి. జుహీ చావ్లా లేవనెత్తిన అభ్యంతరాలు రాగలకాలంలో మన దేశంలో మరింత గట్టిగా వినబడతాయి. వీటిని ఒక్క మాటతో కొట్టి పారేయడం తేలిక. విశ్వసనీయత కలిగిన శాస్త్రవేత్తలు సవివరమైన పరిశోధనలు నిర్వహించి 5జీపై వుండే సంశయాలకు జవాబి వ్వగలగాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థకు అనుబంధంగా వుండే అంతర్జాతీయ కేన్సర్ పరిశోధనా సంస్థ(ఐఏఆర్‌సీ) కొంతకాలంక్రితం 5జీలో వినియోగించే రేడియో ఫ్రీక్వెన్సీ(ఆర్ఎఫ్) మనుషుల్లో కేన్సర్ కారకం కాగలదని...ముఖ్యంగా కొన్ని రకాల మెదడు కేన్సర్లను ఇది మరింత ప్రేరేపించే అవకాశం వున్నదని సందేహం వ్యక్తం చేసింది. అలా అంటూనే దీనిపై మరిన్ని పరిశోధనలు జరపాల్సిన అవసరం వున్నదని అభిప్రాయపడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆ తర్వాత విడుదల చేసిన నివేదికలో 'ప్రతి ఆరోగ్యపరమైన సమస్యనూ వైర్‌లెస్ సాంకేతికతతో ముడిపెట్టడం సరికాద'ని భావించింది. ప్రస్తుతం ఆ సంస్థలోని శాస్త్రవేత్తలు 5జీ సాంకేతికతను జల్లెడ పడుతు న్నారు. ఆ నివేదిక వచ్చే ఏడాదికి గానీ విడుదలయ్యే అవకాశం లేదు. 2010లో ప్రపంచ ఆరోగ్య సంస్థ మొబైల్ ఫోన్‌ల సమస్యలపై కూడా ఆరా తీసింది. చివరకు వాటివల్ల మెదడు కేన్సర్‌లు వస్తాయనడానికి ఆధారాల్లేవని తేల్చింది. ప్రస్తుతం టచ్ స్క్రీన్ సౌకర్యం వుండే స్మార్ట్ ఫోన్‌లతో పోలిస్తే అప్పుడు వినియోగించిన ఫోన్‌లు సురక్షితమైనవి. పైగా పాత ఫోన్‌లు కేవలం మాట్లాడు కోవటానికి, ఎస్సెమ్మెస్ సందేశాలు పంపుకోవడానికి మినహా మరెందుకూ ఉపయోగపడేవి కాదు. స్మార్ట్ ఫోన్‌లు అలా కాదు...భూగోళాన్ని మన చేతుల్లో పెడుతున్నాయి. విషాదమేమంటే వీటిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంతవరకూ పరిశోధించిన దాఖలా లేదు. అందుకే నాలుగేళ్లక్రితం 39 దేశా ల్లోని 190మంది శాస్త్రవేత్తలు స్మార్ట్ ఫోన్‌లతో వచ్చే ప్రమాదాలను ఏకరువుపెడుతూ ఐక్యరాజ్య సమితికి లేఖ రాశారు. అయితే అశాస్త్రీయమైన నమ్మకాల ఆధారంగా కొందరు అనవసర భయాం దోళనలు వ్యక్తం చేస్తున్నారని 2019లో మరికొందరు శాస్త్రవేత్తలు కొట్టిపారేశారు. ఆసుపత్రుల్లో ఇప్పుడు విస్తృతంగా ఉపయోగిస్తున్న సీటీ%--%స్కాన్, ఎక్స్‌రే యంత్రాలతోనూ సమస్యలున్నాయి. అవి భారీగా రేడియేషన్‌ను కలగజేస్తాయన్న ఉద్దేశంతోనే బాధ్యతాయుతమైన వైద్యులు ఎంతో అత్యవసరమనుకుంటే తప్ప రోగులకు సీటీ%--%స్కానింగ్ సూచించరు. రేడియో ఫ్రీక్వెన్సీని వినియోగించడం మొదలై శతాబ్దం కావస్తోంది. అయితే 5జీలోని రేడియో ఫ్రీక్వెన్సీ చాలా చాలా ఎక్కువ. సుదూర ప్రాంతాలకు సైతం అది సరిగా అందాలంటే సెల్ టవర్లు ముమ్మరంగా వినియోగించాలి. కనుక జనాభాలో అత్యధికులు దీని ప్రభావానికి లోనుగాక తప్పదు. ఇప్పుడున్న సాంకేతికతల ఆధారంగా 5జీని కొలవడం సరికాదన్నదే నిపుణుల భావన. అందుకే దీని సంగతి త్వరగా తేల్చాలని ఈమధ్యే 44 దేశాలనుంచి 253మంది శాస్త్రవేత్తలు ఐఏఆర్‌సీకి లేఖ రాశారు. మనుషుల్లోని నాడీమండల వ్యవస్థ, రక్తంలో కొన్ని రకాల రసాలను స్రవించే వినాళగ్రంధి వ్యవస్థ దెబ్బతింటాయన్నది వీరి ఆందోళన. బ్రిటన్ శాస్త్రవేత్తలైతే ప్రస్తుతానికి 5జీ అమలు వాయిదా వేయాలని పిటిషన్ దాఖలు చేశారు. కనుక జుహీ చావ్లా భయాందోళనలను తేలిగ్గా తీసుకోలేం. దేశంలో వున్న సమస్యలు చాలలేదన్నట్టు ఇంకా పరిపూర్ణమైన సమాచారం లేని ఈ సాంకేతికతను పులుముకోవటం విజ్ఞత కాదేమో ఆలోచించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక వచ్చే వరకూ వేచిచూడటవే అన్నివిధాలా శ్రేయస్కరం.

# మత్తులో తూలుతున్న యువత

ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం తక్కువగా ఉంది. అయితే ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో భారత్ క్రమేణా కీలక పాత్ర వహిస్తోంది. సహజంగానే ఇది ఆందోళన కలిగించే అంశం. విశ్వవ్యాప్తంగా ఉత్పత్తి అవుతోన్న హెరాయిన్‌లో 95శాతం థాయిలాండ్, బర్మా, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్ లలోనే ఉత్పత్తి అవుతోంది. ఈ దేశాల మధ్య ఉన్న భారత్‌కు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం కత్తి మీద సాముగా ఉంది. మాదక ద్రవ్యాల అక్రమరవాణాకు భౌగోళికంగా భారత్ అనువుగా ఉంది. దీంతో అంతర్జాతీయ ముఠాలు భారత్‌పై కన్నేసి ఉంచాయి. భారత్ నుంచి విదేశాలకు నిత్యం రాకపోకలు సాగించే ప్రవాసులను పావులుగా వాడుకోవడానికి ఆ మాఫియా ముఠాలు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రవాసులతో పాటుగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రవాసుల ద్వారా వారికే తెలియకుండా మాదక ద్రవ్యాలను విదేశాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఇప్పటి వరకు బహిర్గతమైన కేసుల ద్వారా తెలుస్తోంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నేరంపై గల్ఫ్ దేశాలలో ముఖ్యంగా కువైత్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రవాసులు అధిక సంఖ్యలో జైళ్ళలో మగ్గుతున్నారు. కువైత్ కేంద్ర కారాగారంలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై శిక్ష అనుభవిస్తున్న భారతీయ ఖైదీలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే అత్యధికంగా ఉన్నారు. హెరాయిన్ కంటే స్వల్ప ప్రభావం కలిగిన ఔషధ మందులు, గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డ వారు యు.ఏ.ఇ., ఖతర్ తదితర దేశాలలోని జైళ్ళలో మగ్గుతున్నారు. దురదృష్టవశాత్తు వీరి నేరాల విషయమై స్వదేశంలోని పోలీసులు లోతుగా విచారణ చేయలేకపోతున్నారు. కొన్ని కేసులలో దర్యాప్తునకు సహకరించడానికి కుటుంబ సభ్యులు ముందుకు రావడం లేదు. మరి కొన్ని కేసులలో స్మగ్లింగ్ ముఠాలు గల్ఫ్ జైళ్ళలో మగ్గుతున్న వారి కుటుంబ సభ్యులకు నెలకు కొంత మొత్తం పారితోషికం ఇస్తున్నారు. దీంతో సంబంధిత ఖైదీల కుటుంబాలు కూడా దర్యాప్తునకు సహకరించడం లేదు. ఇక్కడ ఒక ముఖ్య విషయాన్ని ప్రస్తావించాలి. 2019లో సంభవించిన సంఘటన ఇది. కొత్తగా పెళ్ళయిన ఒక జంటను, వధువు మేనత్త స్వయంగా తన ఖర్చుపై హనీమూన్ నిమిత్తం ఖతర్‌కు పంపింది. ఆ వధూవరుల బ్యాగులో వారికి తెలియకుండా మాదక ద్రవ్యాలను పంపించగా ఖతర్ విమానాశ్రయంలో బ్యాగేజి పరిశీలన అనంతరం ఆ జంటను అరెస్ట్ చేశారు. ఖతర్ న్యాయస్థానం ఆ అమాయక జంటకు సమారు కోటిన్నర రూపాయల జరిమానా, పది సంవత్సరాల జైలు శిక్ష విధించింది. హనీమూన్ నుంచి వారు ఎన్నాళ్ళకూ తిరిగిరాకపోవడంతో స్వదేశంలో తల్లిదండ్రులు, అత్తమామలు తీవ్రంగా కలవరపడసాగారు. ఒక రోజు ఖతర్ నుంచి ఒక మహిళ ముంబైలోని వధువు తండ్రికి ఫోన్ చేసి మీ కూతురు, అల్లుడు డ్రగ్స్ కేసులో పట్టుబడి జైళ్ళో ఉన్నారని చెప్పింది. హతాశుడైన ఆ తండ్రి ఖతర్‌కు వచ్చి ఏడాదిన్నర పాటు ఒక హోటల్‌లో బస చేసి జరిగిన ఘోరం వివరాలు తెలుసుకున్నాడు. ముంబైలో తన కుమార్తె, అల్లుడి చేతికి బ్యాగేజి ఇచ్చిన వ్యక్తులపై కేసు నమోదయి, సరైన దిశగా విచారణ జరిగినట్లుగా ఖతర్ న్యాయస్థానం భావిస్తే మాత్రమే జంట విడుదలకు ఆవకాశం ఉన్నట్లుగా ఆ దేశ అధికార వర్గాలు స్పష్టం చేశాయి. ఆ తండ్రి భారత్‌కు తిరిగి వచ్చి పోలీస్ స్టేషన్ మొదలు ప్రపధానమంత్రి కార్యాలయం దాకా 17 ప్రభుత్వ శాఖల చుట్టూ తిరిగాడు. మరాఠీ నుంచి ఆంగ్లంలోకి, ఆంగ్లం నుంచి అరబ్బి భాషలోకి మహారాష్ట్ర పోలీసుల ఎఫ్.ఐ.ఆర్., పంచనామాలను అనువాదం చేయించేందుకు లక్షలాది రూపాయలను ఆ కుటుంబం ఖర్చు చేసింది. కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎన్.సి.బి. విచారణ చేసి బ్యాగేజి ఇచ్చిన మేనత్తతో సహా ఆరుగురిని సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేసినట్లుగా ఇచ్చిన నివేదికను దౌత్యవర్గాల ద్వారా ఖతర్‌కు సమర్పించిన అనంతరం అతి అరుదైన కేసుగా ఖతర్ సుప్రీంకోర్టు కేసును పునఃసమీక్షించి జంటను నిర్దోషులుగా ప్రకటించింది.

# ఏ తీరాలకి ఈ చదువులు...!



మురళీకి 35 ఏళ్ళు ఉంటాయి. ఏదొక ప్రభుత్వ ఉద్యోగం వచ్చేంతవరకు వివాహం చేసుకోనని ఇంట్లో చెప్పాడు. రెండు సంవత్సరాలు శ్రమించి ఈ మధ్యనే జూనియర్ లెక్చరర్ ఓ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాడు. ఉద్యోగం రావడంతో మురళీ తల్లిదండ్రులు పెళ్ళి సంబంధాలు చూడటం ప్రారంభించారు. ప్రభుత్వ ఉద్యోగం రావడంతో మురళీకి త్వరగానే పెళ్ళి కుదిరింది. ఇంతలోనే కరోనా సెకండ్ వేవ్ నేపథ్యంలో మురళీకి కరోనా సోకింది. వైద్యులు మందులిచ్చి హోమ్ ఐసోలేషన్ ఉండవచ్చు అని చెప్పారు. కరోనా అనగానే ఆయనలో ఆందోళన పెరిగింది. కరోనా అని తెలిస్తే పెళ్లి సంబంధం చెడిపోతుందేమోనని మురళీ సందేహించాడు. తీవ్ర ఒత్తిడి మధ్య ఆయనలో అలసట పెరిగింది. జీవితంలో కాస్త ఆలస్యంగా సెటిల్ అయ్యాననే భావన ఆయనలో ఉంది. దీనితో మరింత ఒత్తిడికి గురై ఓ తెల్లవారుఝామున ఊరి బయట ఉన్న బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సుందర్ మంచి ఉపాధ్యాయుడు. కాకపోతే కాస్తంత భయస్తుడు. అందుకు తోడు ఆయనకు విశ్వాశాలు కూడా ఎక్కువే. కరోనా కాలంలో ఆయన పెద్దగా బయటికి పోలేదు. అయినా ఆయనకి కరోనా సోకింది. వైద్యుడిని సంప్రదించకుండా తనకి తెలిసిన సొంత వైద్యం చేసుకోవడం మొదలుపెట్టాడు. ముక్కులో నిమ్మరసం పిండుకోవడం లాంటివి చేశాడు. కరోనా తగ్గకపోగా, మరింత పెరిగి తుదిశ్వాస విడిచాడు. రేణుక మంచి విద్యార్థిని. ఐ.ఐ.టి లో చేరి ఇంజినీరింగ్ చేయాలనుకుంది. తృటిలో ర్యాంక్ మిస్ అయ్యింది. ఎంసెట్ లో మంచి మార్కులు వచ్చాయి. కానీ ఆ అమ్మాయికి సంతృప్తి లేదు. తన సహచర విద్యార్థులలో చాలామంది ఐ.ఐ.టిలలో చేరడం చూసి అవమానంగా భావించింది. తన తండ్రి తన చదువుకు చాలా ఖర్చు పెట్టాడు. అయినా ఆయన కోరికని నెరవేర్చలేక పోయానని అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకుంది. చదువుతోనో, కొన్ని విశ్వాశాల వల్లో నేటి యువత తీవ్ర ఒత్తిడికి గురై చనిపోతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగం కూడా అందుకు కారణం కావచ్చు. నేటి చదువులు ఓటమిని తట్టుకుని నిలబడే పరిస్థితులని నేర్పుతున్నాయా? భయం లేకుండా నాలుగు మాటలు ధైర్యంగా మాట్లాడం నేర్పుతున్నాయా? ఐ.ఐ.టి లో సీటు వచ్చినా చదవలేక పోయినప్పటికీ, ఇన్ఫోసిస్ పెట్టి వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న నారాయణమూర్తి గురించి నేటి తరానికి చెప్పలేకపోతున్నామా? ఎటువంటి సదుపాయాలు లేని రోజుల్లోనే, తీవ్ర వివక్షకు గురైనప్పటికీ, అనేక డిగ్రీలు పొందిన అంబేద్కర్ మహాశయుడి గురించి చెప్పలేకపోతున్నామా? విద్యలో విలువల బోధన ముఖ్యం. ఇక్కడ బోధించిన విలువలే తర్వాత వారి వారి రంగాల్లో అమలు చేస్తారు. ఆత్మవిశ్వాసంతో ఉండటం, ఎదుటివారి విజయాన్ని అంగీకరించగల్గడం, భావోద్వేగాలని అవసరమైన మేరకు వినియోగించుకోవడం, ఓటమిని తట్టుకోగల్గడం వంటి విషయాలు నేర్పడం నేడు అంత్యంత అవసరం. దీనికోసం సమగ్రమైన విద్యావిధానం అవసరం. అందుకు ఉపాధ్యాయులే కంకణం కట్టుకోవాలి.

**యమ్.రామ్ ప్రదీప్**
**తిరువూరు, 9492712836**

# కరోనా మూడో వేవ్ ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వాలి..



భారతదేశంలో థర్డ్ వేవ్ రావడం తథ్యమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది సెప్టెంబర్ - అక్టోబర్ నెలల్లో రావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అప్పటిలోగా వీలైనంత మందికి వ్యాక్సిన్లు వేయాల్సిన అవసరం ఉంది. థర్డ్ వేవ్ ను ఎదుర్కొనేందుకు దేశం పూర్తిగా సన్నద్ధం కావాల్సిన అవసరం ఉంది. మరో నాలుగు నెలల్లో రానున్న కరోనా థర్డ్ వేవ్ ప్రభావం మూడు అంశాలపై ఆధారపడి ఉంటుంది. అవి ఏమిటంటే? అందరికీ వ్యాక్సిన్ ఇవ్వడం, కోవిడ్ పరీక్షలు చేయడం, కోవిడ్ నిబంధనలు పాటించడం కీలకమన్నారు. రెండోదశ కేసులు తగ్గుతున్నాయని ప్రభుత్వాలు పరీక్షలు చేయడం తగ్గిస్తే అసలుకే మోసం వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మూడోదశకు ఇంకా సమయం ఉన్నందున సెకండ్ వేవ్ తప్పులు పునరావృతం కాకుండా సన్నద్ధం కావాల్సిన అవసరం ఉంది. భారతదేశంలోని కొన్ని రాష్ట్రాలలో కోవిడ్ రెండవ అల తగ్గుతూ ఉన్నప్పటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది. జూన్ చివరి నాటికి ఈ అల తగ్గుముఖం పెట్టవచ్చునని అక్టోబర్, నవంబర్ నెలల మధ్యలో కోవిడ్ కేసుల సంఖ్య ఉధృతమై మూడవ అలగా రాబోతుందని వైద్యరంగ పరిశోధకులు మరియు శాస్త్రవేత్తలు. అభిప్రాయపడుతున్నారు. మూడవ అల చిన్నపిల్లలపై చాలా తీవ్రమైన ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రెండవ అలలో మన రాష్ట్ర ప్రజలు పడిన వర్ణనాతీత సమస్యలను, మన ఆరోగ్య రంగంలో జరిగిన లోపాలను దృష్టిలో ఉంచుకొని మూడవ అలను కట్టడి చేయడానికి మరియు మెరుగైన వైద్యం అందించడానికి వైద్య నిపుణులు అనేక సూచనలు చేస్తున్నారు. వీటిని పరిగణనలోనికి ప్రభుత్వం తీసుకొని కరోనా మూడో అలను ధీటుగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. వైద్య నిపుణులు చేస్తున్న సూచనలు ఏమిటంటే? రెండో దశ కోవిడ్ ప్రాణ నష్టం మూడో దశలో జరగకుండా మూడో దశ కోవిడ్ పై తగిన ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి. రాష్ట్రంలో నిష్ణాతులైన చిన్నపిల్లల వైద్య నిపుణులు, నవజాత శిశు వైద్య నిపుణుల్ను, ఎపిడమాలజీస్టులు, మైక్రోబయాలిజిస్టులు, ప్రివింటెవ్ మెడిసిన్ నిపుణులు, జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ లు, పీడియాట్రిక్ పల్మనాలజిస్ట్ లు, ఇంటెన్సివ్ కేర్ నిపుణులతో కూడిన విస్తృత కమిటీని నియమించాలి. ఈ కమిటీతో అత్యవసర సమావేశమై రెండో దశ కోవిడ్ అనుభవాలను పరిగణనలోకి తీసుకొని, మూడో దశ ప్రమాదాన్ని నివారించేందుకు అవసరమైన ఆస్పత్రులను, ఆక్సిజన్, ఆక్సిజన్ పడకలను, మందులను, చిన్న పిల్లలకు అవసరమైన వెంటిలేటర్లను సిద్ధం చేయాలి. రాష్ట్ర స్థాయి కమిటీ సూచనలు అమలుచేసేలా జిల్లా, మండల స్థాయి, గ్రామస్థాయి కమిటీలను వైద్యులు మరియు రెవెన్యూ వారితో ఏర్పాటుచేయాలి. కోవిడ్ నియంత్రణకు గ్రామ స్థాయిలో పంచాయతీలను భాగస్వాములను చేయాలి. పిల్లలకు ప్రత్యేక ఆస్పత్రులు, పడకలు ఏర్పాటుచేయాలి. ఆస్పత్రుల ప్రాంగణం ఆహ్లాదకరంగా వుండేలా, ఆస్పత్రుల్లో పిల్లలతో పాటు సంరక్షులకు ఇబ్బందిలేకుండా తగిన సౌకర్యాలు సమకూర్చాలి. ప్రతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఉన్న 30 పడకలలో 10 పడకలను చిన్నపిల్లల వైద్యం కోసం సన్నద్ధం చేసుకోవాలి. వైద్య రంగం మొత్తాన్ని చిన్నపిల్లల కోవిడ్ చికిత్స అంశాలపై ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వాలి. 18 ఏళ్లు వయసు పైబడిన వారందరికీ వ్యాక్సిన్ వేయించే పనిని వెంటనే ప్రారంభించి వేగవంతం చేయాలి. పిల్లలు వ్యాధి బారిన పడితే వైద్యం కొరకు పిల్లల తల్లిదండ్రులు కానీ బంధువులు కానీ రోగి పక్కన ఉండవలసిన పరిస్థితి వస్తుంది. అందుకనే వీరికి ముందుగానే టీకా వేస్తే వ్యాధి వ్యాప్తిని చాలావరకు తగ్గించవచ్చు. 45 ఏళ్ళు దాటిన వారందరికీ వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి. బడికి వెళ్లే పిల్లలు వ్యాధి బారిన పడకుండ బడులలో, కాలేజీలలో పనిచేసే ఉద్యోగులందరినీ ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించి వారందరికీ కరోనా టీకాలను వేయించిన తరువాతనే పాఠశాలలు మరియు కాలేజీలను పునఃప్రారంభించాలి. జిల్లాకొక చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలి. కోవిడ్ రోగికి అందించే నర్సింగ్ కేర్ కు అవసరమైన నర్సులు సరిపోక రోగి బంధువులనే నర్సింగ్ కేర్కు ఉపయోగిస్తున్న విధానాన్ని మానుకొని ఇందుకు అవసరమైన నర్సింగ్ సిబ్బంది ని పెంచుకోవాలి. మూడవ దశలో చిన్న పిల్లలకి ఈ వ్యాధి ఎక్కువగా సోకుతుందన్న అంచనాలు ఉన్నాయి కాబట్టి ఈ ప్రత్యేక పరిస్థితులలో నర్సింగ్ సిబ్బంది ఇంకా ఎక్కువ మంది అవసరమవుతుంది. కృష్ణపట్నం ఆనందయ్య నాటు మందు కోవిడ్ కు పనిచేస్తున్న్ ఆధారాలు లేవు కాబట్టి దాని వల్ల ఉపయోగం లేదన్న నిజాన్ని ప్రజలకు ప్రభుత్వం తెలియజేయాలి. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి. కోవిడ్ నియంత్రణకు చర్యలు చేపడుతూనే, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలి.

**- వాసిలి సురేష్**
**9494615360**

# కామెడీ స్టార్స్ ప్రోగ్రామ్ నందు నటించిన చమ్మక్ చంద్రపై చర్యలు తీసుకోవాలి

## కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 7: జబర్దస్త్ కామెడీ షో నటుడు చమ్మక్ చంద్ర కామెడీ స్టార్స్ పేరిట ఏప్రిల్ 25 వ తేదీన నిర్వహించిన షోలో నర్సుల పట్ల అవహేళన చేసన్తూ , వారి ఆత్మాభిమానం దెబ్బతినేలా వ్యవహరించడం అభ్యంతకరమని , ఆయన పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ మంజులాదేవి , ప్రధాన కార్యదర్శి ఆర్.శివకుమారి కోరారు . ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర నేతలు మంజులా దేవితో పాటు తదితర నేతలు కర్నూలులోని త్రీ టౌన్ పోలీసు స్టేషన్లో సోమవారం చమ్మక్ చంద్రపై ఫిర్యాదు చేశారు . గతంలో ఇదే తరహాగా చమ్మక్ చంద్ర నర్సుల పట్ల పలు షోలు చేసి , అవమానపరిస్తే అసోసియేషన్ తరుపున అభ్యంతరాలు తెలుపుతూ , మెయిల్ ద్వారా , ఫోన్ ద్వారా సందేశాలు పంపామని భవిష్యత్తులో ఇలాంటి పాత్రలు చేయవద్దని , నర్సుల పట్ల గౌరవభావంతో మెలగాలని తాము సూచించినట్లు గుర్తుచేశారు . శేఖర్ మాస్టర్ తల్లి సైతం హెడ్ నర్సుగా విధులు నిర్వహించారని గుర్తుచేశారు . ఉన్నత విద్య చదివి , ఆపై శిక్షణ పొంది , పోటీ పరీక్షలు రాసి నర్సులుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు . నేడు కరోనా నియంత్రణ కోసం ప్రాణాలను సైతం తెగించి వారు సేవలందిస్తున్నారని కొనియాడారు . అతి తక్కువ వేతనాలతోను , పని ఒత్తిడితోను నర్సులు అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని అన్నారు . చాలా చిత్రాల్లోనూ నర్సుల పట్ల అవహేళనగా చిత్రీకరిస్తున్నారని , రోగులకు వైద్య సేవలందించడంలో దాదాపు 70 శాతానికి పైగా నర్సుల కృషేనని తెలిపారు . అయితే వైద్యులను మాత్రం దేవుడిగా కొలుస్తారని , నర్సుల పట్ల చులకన భావం ప్రవర్తించడం , చిత్రీకరించడం , వాఖ్యానించడం సమాజంలో పరిపాటైందని , అలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరవృతం కాకుండా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకునేందుకు ఒక చట్టం తేవాలన్నారు . కనీసం నర్సులు చేసే విధులను , సేవలను దగ్గరగా ప్రజలు గమనిస్తే ఇలాంటి వ్యాఖ్యాలు , సన్నివేశాలు పునరావృతం కాబోవని తెలిపారు . చమ్మక్ చంద్ర నర్సుని కించపరుస్తూ పొట్టి సిస్టర్ , పొట్టి సిస్టర్ అని పలుకుతూ , నర్సు వేసుకొనే యూనిఫాంని అభ్యంతరకరముగా వేసి వారితో అభ్యంతరకరమైన స్టెప్స్ లు వేయిస్తూ నర్సుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఈ స్కిట్ ప్రదర్శించడం జరిగినదన్నారు. సంవత్సరం నుండి కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రాణాలు ఫణంగా పెట్టి వైద్య సేవలందిస్తున్న నర్సింగ్ సిబ్బందిని అవమానపరుస్తూ స్కిట్ చేసిన చమ్మక్ చంద్ర పై వారి టీమ్ మీద ఈ స్కిట్ ప్రసారము చేసిన స్టార్ మా టీ.వీ. యాజమాన్యం పైన చట్టపరమైన చర్యలు తీసుకోవలన్నారు. నర్సింగ్ వృత్తిని జనంలోకి తప్పుడు సందేశము ఇచ్చేవిధంగా టీ.వీ. షోలల్లోగానీ , సినిమాలల్లోగానీ ప్రచారము చెయ్యకూడదని బేషరతుగా చమ్మక్ చంద్ర అండ్ టీమ్ మరియు ప్రసారము చేసిన యాజమాన్యం బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఇందుకు భిన్నంగా నర్సెస్ పైన నర్సింగ్ వృత్తి పైన ఏవైన అభ్యంతరకరమైనవి ప్రదర్శనలు చేసిన యెడల కఠిన చర్యలు తీసుకోవాలని రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరుతు ఫిర్యాదు చేశామని తెలిపారు.



## ఐసోలేషన్ సేవలు అభినందనీయం

### సిపియం రాష్ట్ర కార్యదర్శి మధు ప్రశంసలు

ఒంగోలు,జూన్7(ప్రజాపాలన ప్రతినిధి ):గత 35 రోజులుగా ఒంగోలు లోని లావుబాలగంగాధరరావు భవన్ లో దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన ఐసోలేషన్ కేంద్రం పనితీరును సిపియం రాష్ట్ర కార్యదర్శి మధు సోమవారం పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. కరోనా సెకండ్ వేవ్ లో ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఏప్రియల్, మే నెలల్లో దేశం లో దాదాపు కోటి మందికి పైగా పాజిటివ్ రాగా, 1.50 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.ఆక్షిజన్ అందక, బెడ్లు, మందులు, వైద్యులు, వైద్య పరికరాలు తగినంత అందుబాటు లేక ప్రజలు పిట్టల్లా రాలిపోయారు. అటువంటి స్థితిలో ప్రజా సమస్యలపై మాట్లాడటం, పోట్లాడటమే కాదు ప్రజలు నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు చేతనైన సేవా కార్యక్రమాలు చేపట్టిన చరిత్ర సిపియం కు ఉందని నిరూపించారు. అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య మార్గదర్శకత్వం లో గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టింది. గత ఏడాది వలస కార్మికులతోపాటు, కరోనా కారణంగా ఇబ్బంది పడిన అనేక మందికి సేవా, సహాయ కార్యక్రమాలు చేపట్టింది. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాపితంగా 17 కేంద్రాల్లో తమ పార్టీ ఆఫీసులను ఇసోలేషన్ కేంద్రాలుగా మార్చిందని మధు చెప్పారు. వందల మందికి ఈ కేంద్రాల్లో మందులు, భోజనం, వైద్య సేవలు అందిస్తున్నారని వెల్లడించారు. అనేక మంది వైద్యులు ప్రత్యక్షంగానూ, పరోక్షంగాను సేవలందిస్తున్నారు. ఈ కేంద్రాల్లో చేరిన వారు క్షేమంగా ఇంటికి చేరే వరకు ఈ కేంద్రాలు బాధ్యత తీసుకున్నాయని తెలిపారు. . ఈ కేంద్రం నిర్వహణ చాలా ఖర్చుతో కూడుకున్నదని అందు కోసంయుటిఎఫ్ జిల్లా నాయకత్వం మేము అండగా వుంటామని ముందుకొచ్చిందని తరువాత అనేక మంది దాతలు వివిధ రకాలుగా సహాయం అందిస్తున్నారన్నారు. రాష్ట్రం లోని ఈ కేంద్రాలను పర్యవేక్షిస్తున్న తరుణంలో ఒంగోలు వచ్చానన్నారు. ఇక్కడ ఐసోలేషన్ కేంద్రం పనితీరు ఎంతో బాగుందని ఆయన నిర్వాహకులను అభినందించారు.

# కరోనా కాలంలో ఆకలి తీర్చడం మానవత్వం:సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య

కందుకూరు, జూన్7(ప్రజాపాలన ప్రతినిధి ):కరోనా సమయంలో ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు అన్నదానం చేసిన ప్రతి వ్యక్తులు మానవత్వం ఉన్న గొప్ప వ్యక్తులని కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్ )రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కందుకూరు నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో సోమవారం కొండి కందుకూరు ఎస్టీ కాలనీలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ గతంలో రెండుసార్లు శాసనసభ్యులు మానుగుంట మహీధర రెడ్డి అన్నదాన కార్యక్రమం చేపట్టారని ఈనాడు ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కరోనాతో అతలాకుతలమౌతున్న సమయంలో ఏఐవైఎఫ్ నాయకులు ఆకలిగొన్న వారికి ఆకలి తీర్చే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఆనందమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యువజన సమాఖ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ప్రకాశం జిల్లాలో ఈ కార్యక్రమం ఎస్టి కాలనీలో కొనసాగుతున్నట్లు తెలిపారు. లాక్ డౌన్ కారణంగా పనులు లేక ఆకలితో ఉన్న వారికి తమ వంతు సహకారం గా అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఏఐవైఎఫ్ కందుకూరు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే హరి బాబు చంద్రమోహన్ మాట్లాడుతూ లాక్డౌన్ సమయంలో గిరిజన కాలనీల్లో ప్రతిరోజు ఒక కాలనీలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని



తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి చేయూత అందించిన దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వి బాలకోటయ్య ఏ ఐ టి యు సిజిల్లా అధ్యక్షుడు బి సురేష్ బాబు ఏఐవైఎఫ్ కందుకూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు రమణ సహాయ కార్యదర్శి బొల్లోజు మణికంట గోపి కోశాధికారి వై విశ్వనాథం నాయకులు ఆముదాలపల్లి వెంకటేశ్వర్లు కే రవి కే రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిలదెల్ఫియ పీస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతులమీదుగా దైవజనులకు నిత్యావసర సరుకుల పంపిణి



అవనిగడ్డ, జూన్ 7:(ప్రజాపాలన ప్రతినిధి):మండలం పరిధిలోని కొత్తపేట గ్రామంలో దైవజనులకు వితంతువులకు ఫిలదెల్ఫియ పీస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రమేష్ బాబు పాల్గొన్నారు.కరోనా సెకండ్ వేవ్ ద్వారా అధికంగా ఇబ్బంది పడుతున్నటువంటి కోడూరు నాగాయలంక అవనిగడ్డ మోపిదేవి నాలుగు మండలలో 60 మంది నిరుపేద దైవజనుల కుటుంబాలకు అలాగే 30 మంది వితంతువులకు ఫిలదెల్ఫియ పీస్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ఎన్.జోషివిక్టర్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పాల్గొన్నారు .ఆయన చేతుల మీదగా దైవజనులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.రమేష్ బాబు మాట్లాడుతూ ఇటువంటి కరోనా సెకండ్ వేవ్ కారణంగా ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సందర్భంలో వారి కుటుంబాలకు సహాయం అందించడంలో పాస్టర్.ఎన్. జోషి విక్టర్ గారు ముందు ఉంటారని అనేక సేవా కార్యక్రమాలు ఆయన నిర్వహించారని.ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో చేయాలని జోషి విక్టర్ గారికి అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించుకొని శానిటైజర్ వాడుతూ భౌతిక దూరం పాటించాలని అధికారులు చెప్పిన రీతిగా పాటిస్తూ మన కుటుంబాలను మనమే రక్షించుకోవాలని ఎమ్మెల్యే రమేష్ బాబు సూచించారు.ఈ కార్యక్రమంలో దైవజనులు ఫిలదెల్ఫియ సంఘస్తులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా యస్పీని నివేదిక కోరిన లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 7:కర్నూలు జిల్లా సిరివెళ్ళ మండలం రాజానగరం గ్రామంలోని క్రాంతి గ్రామైఖ్య సంఘ అధ్యక్షురాలు మానుకొండ లక్ష్మీదేవి తదితరుల అవినీతిని స.హ.చట్టం ద్వారా వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేసిన వారిపై అక్రమ కేసులు నమోదు చేసిన విషయమై కర్నూలు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు నివేదిక సమర్పించవల్సిందిగా రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి . లక్ష్మణరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు . కృష్ణాజిల్లా ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ లోకాయుక్త కి మే12న చేసిన ఫిర్యాదుపై లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి పై ఉత్తర్వులు జారీచేశారు . కర్నూలు జిల్లా సిరివెళ్ళ మండలం రాజానగరం గ్రామంలోని క్రాంతి గ్రామైఖ్య సంఘ అధ్యక్షురాలు మానుకొండ లక్ష్మీదేవి , విలేజ్ బుక్ కీపర్ ఆలపాటి శారద , నారిశెట్టి పద్మావతి , మర్రిపూడి శివకుమారి తదితరులు రాజానగరం గ్రామంలోని అభయహస్తం పథకం క్రింద అమ్ ఆద్మీ బీమా యోజన పథకంలోని నిధులు రూ .2,88,878 / -లు నిధులు దుర్వినియోగానికి పాల్పడినందుకు క్రాంత్రి సమైఖ్య సంఘం ద్వారా మార్కెటింగ్ చేసి ధాన్యం , ఇతర చిరుధాన్యాలు క్రయవిక్రయాలు జరిపి ప్రభుత్వం నుండి కమీషన్ గా వచ్చిన 16 లక్షల 19 వేల రూపాయలలో షుమారు 15 లక్షల రూపాయలు దుర్వినియోగం చేసిన విషయమై రాజానగరం గ్రామానికి చెందిన కీర్తి పొదుపులక్ష్మి గ్రూప్ లీడర్ సిరివెళ్ళ గౌరి జిల్లా డి.ఆర్.డి.ఎ. ( వెలుగు ) అధికారులకు ఫిర్యాదు చేసినందుకు గానూ సిరివెళ్ళ గౌరి , ఆమె భర్త సిరివెళ్ళ నాగరాజు ( జర్నలిస్ట్ ) , వారి కుమార్తెలు సిరివెళ్ళ కీర్తికిరణ్మయి (బి.టెక్ ) , సిరివెళ్ళ విజయలక్ష్మి ( డిగ్రీ తృతీయ సంవత్సరం ) , కుమారుడు సిరివెళ్ళ బాలసుబ్రహ్మణ్యవర్మ ( డిగ్రీ ద్వితీయ సంవత్సరం ) లపై సిరివెళ్ళ సబ్ ఇనస్పెక్టర్ సూర్యమౌళి , సిరివెళ్ళ సర్కిల్ ఇనస్పెక్టర్ ఎమ్.చంద్రబాబు నాయుడులకు సమైఖ్య సంఘంలో నిధులు దుర్వినియోగానికి పాల్పడిన నారిశెట్టి పద్మావతి అక్రమంగా చేసిన ఫిర్యాదులపై ఎఫ్.ఐ.ఆర్ . నమోదు చేయటం కారణంగా ఆర్మీ సోల్జర్ గా సెలక్షన్ నిమిత్తం అడ్మిషన్ పరీక్షకు హాజరు కాలేకపోవటం జరిగింది . కేవలం క్రాంతి సమైఖ్య సంఘ అధ్యక్షురాలు మానుకొండ లక్ష్మి , నారిశెట్టి పద్మావతి తదితరుల అవినీతిపై ఫిర్యాదు చేసినందుకు సిరివెళ్ళ గౌరి ఆమె కుటుంబసభ్యులపై సిరివెళ్ళ పోలీసు అధికారులు అవినీతికి పాల్పడి అక్రమంగా కేసులు నమోదు చేశారంటూ రాష్ట్ర లోకాయుక్తకి ఫిర్యాదు చేయటం జరిగింది .

## అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట :ఎస్పీ సిద్ధార్ధ కౌశల్ వెల్లడి



ఒంగోలు,జూన్7(ప్రజాపాలన ప్రతినిధి ):జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసు అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ చెప్పారు. సోమవారం ఒంగోలులో జరిగిన పోలీసు అధికారుల సమావేశంలో చెప్పారు. క్రిందిస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు తగిన సూచనలు అందిస్తూ, వారు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా స్టేషన్లకు వచ్చే పౌరులకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా పోలీసు సేవలు అందించాలని సూచించారు. ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై చట్టపరమైన,శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లలో నమోదు చేసిన కేసులలో స్టేషన్ బెయిలు ఇవ్వదగిన వాటిలో, ఏదైనా విషయంలో పోలీస్ స్టేషన్ అధికారి గాని, సిబ్బంది గాని, ఎవ్వరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే డయల్ 100 నెంబర్ కు లేదా 9121102266 వాట్సాప్ ఫోన్ నెంబర్ కు మెసేజ్ ద్వారా గాని, ఫోన్ కాల్ ద్వారా గాని సమాచారం అందించాలన్నారు. అటువంటి సదరు సమాచారం తెలియచేసిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు.

# స్వయం సహాయక సంఘాల చిరు వ్యాపారులకు జగనన్న తోడు పథకం

విజయవాడ, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: లింగాల మండలం లో స్వయం సహాయక సంఘాల లో సభ్యులుగా ఉంటూ చిరు వ్యాపారాలు చేసుకుంటున్న 479 మంది డ్వాక్రా మహిళలకు జగనన్న తోడు పథకం క్రింద పదివేల రూపాయలను సున్నా వడ్డీకే స్త్రీనిధి కోపరేటివ్ బ్యాంకు ద్వారా ఋణాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకున్నట్లు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో జగనన్న తోడు జూన్ 8 వ తేదీన పథకాన్ని ప్రారంభిస్తారని తదనంతరం ఆన్లైన్లో సంబంధిత స్వయం సహాయక సంఘం బ్యాంకు ఖాతాకు ఋణ మొత్తాలు జమ అవుతాయని స్వయం సహాయక సంఘాలు తీర్మానం చేసి జగనన్న తోడు లబ్ధిదారులకు పదివేల రూపాయలను అందజేస్తారని సెర్ప్ వైస్సార్ క్రాంతి పథం ఏ పీ ఎ ఆంజనేయులు తెలిపారు. కరోనా



వైరస్ వ్యాపిస్తున్న ఈ సందర్భంలో జగనన్న తోడు లబ్ధిదారులకు ఒక్క పైసా ఖర్చు లేకుండా బ్యాంకుల డాక్యుమెంటేషన్ ఫీజు లేకుండా బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సంబంధిత గ్రామాలలో గ్రామ సమాఖ్య అసిస్టెంట్ల ద్వారా లింగాల మండల 400 లక్ష్యం అయినప్పటికీ 479 మందికి లబ్ధి చేకూరేలా తక్కువ సమయంలో కృషి చేసినందుకు మండల లోని కమ్యూనిటీ కోఆర్డినేటర్ నాగార్జున, జయపాల్, జ్యోతి, ఆంజనేయులు లను గ్రామ సమాఖ్య అసిస్టెంట్లను అభినందించారు. జగనన్న తోడు కింద రుణాలు పొందే టువంటి లబ్ధిదారులు 12 సమాన వాయిదాలలో నెలవారీ 890 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. వడ్డీ మొత్తలు లబ్ధిదారుల కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము తిరిగి చెల్లిస్తుందని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ వైయస్సార్ క్రాంతి పదం ఆంజనేయులు వివరించారు.

## జిల్లా విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ



కనిగిరి,జూన్7 (ప్రజాపాలన ప్రతినిధి ): కనిగిరి నియోజకవర్గంలో కనిగిరి, పీసీపల్లి మండలాలలో లో జిల్లా విద్యాశాఖ అధికారి వి.యస్ సుబ్బారావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు మండలాల్లో నాడు-నేడు పనులు పరిశీలన చేశారు. ఈ నెల 15వ తేదీ కల్లా పూర్తి చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. నాలుగు కాంపోనెంట్స్, అలాగే సిపిఎం బిల్స్ అన్ని కూడా కంప్లీట్ చేయాలని ఆయన ఆదేశించారు. ఇంగ్లీష్ ల్యాబ్ టీవీలు అలాగే ఆర్వో ప్లాంట్ లు రావలసిన పాఠశాలకు రెండో విడతల్లో వస్తాయని ఇక అన్నీ కాంపోనెంట్స్ కంప్లీట్ చేసి క్లోజ్ చేయవలసిందిగా కోరారు. అన్ని పాఠశాలలు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. వాళ్లకి పాఠశాలలలో నిధులు సరిపోనట్లు అయితే వెంటనే అనెక్సుయిర్ 2 పూర్తి చేసి జిల్లాకు పంపించాలని ఆయన తెలిపారు.

# ప్రజలు,ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పాత్రికేయుల సహకారం మరువలేను:ఎండి ఇంతియాజ్

## కృష్ణాజిల్లాలో పని చేయడం ఎంతో అనుభూతి నిచ్చింది..



విజయవాడ, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలకు చేయగల్గినంత సేవ చేశాననే సంతృప్తితో జిల్లా నుండి వెళుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎండి ఇంతియాజ్ అన్నారు.. మచిలీపట్నం, ప్రజాపాలన ప్రతినిధి : ఈరోజు మచిలీపట్నం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ బదిలీ సందర్భంగా జరిగిన విడ్కోలు నమావేశంలో మచిలీపట్నం పాత్రికేయులు, కలెక్టరేట్ సిబ్బంది, ఎన్ఐవో నాయకులు తదితరులు పాల్గొని జిల్లా కలెక్టరును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో 2 సంవత్సరాల 4 నెలలు ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడం ఆనందాన్ని కలిగించిందని అన్నారు..2019 మార్చి, ఏప్రిల్ మాసాల్లో శాసన సభ, పార్లమెంటు ఎన్నికలు అందరి సహకారంతో సమర్ధవంతంగా నిర్వహించామన్నారు..

ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం తన కెరీర్ లో తీపిగుర్తుగా నిలిచిపోతుందన్నారు.. ఎన్నో యేళ్ల తరువాత కృష్ణానదికి సంభవించిన వరదలుకు, నివారణ చర్యలు తీసుకోవడంలో అందరు సహకరించారన్నారు..రాష్ట్ర గవర్నర్ గారి ప్రమాణ స్వీకారోత్సవంతో పాటు ఇద్దరు ప్రధాన న్యాయ మూర్తుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నమన్నారు.కోవిడ్ మొదటి వేవ్ కంటైన్మెంట్ పటిష్ట నిర్వహణ, సెకండ్ వేవ్ ఆసుపత్రులలో కోవిడ్ రోగులకు చికిత్స అందించడం చేయడం ద్వారా కోవిడ్ పాజిటివిటీ రేటు తగ్గించగలిగామని, ఇప్పటిదాకా జిల్లాలో కోవిడ్ పాజిటివ్ లక్ష దాటలేదని అన్నారు. ప్లాస్టిక్ రహిత జిల్లాగా చేయుటకు నేను సైతం కృష్ణమ్మ శుద్ధి సేవలో కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, కోవిడ్ కారణంగా ఈ కార్యక్రమానికి అంతరాయం కలిగిందన్నారు. జిల్లాలో నవరత్నాల అమలు, 3.30 లక్షల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ, 16 వేల మందికి సచివాలయ ఉద్యోగ నియమకాలు వంటి ముఖ్య కార్యక్రమాలు కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. కృష్ణాజిల్లాలో పని చేయడం ప్రజలందరికీ సేవచేసే భాగ్యం ధన్యవాదాలు తెలిపారు. కలగడం ప్రజలందరికి, ప్రజాప్రతినిధులకు అధికారులు ఉద్యోగులకు తొలుత జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ ప్రాంగణంలో తెలుగు తల్లి విగ్రహం వద్ద మొక్క నాటారు.డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ డివో ఎన్ఎస్ కె. ఖాజావలి, ఏవో వెన్నెల శ్రీనివాస్, తహసిల్దార్ డి. సునీల్ బాబు, రెవిన్యూ సర్వీసు అసోసియేషన్ ప్రతినిధులు శ్యామ్, ఎన్జివో నాయకులు పలువురు పాత్రికేయులు జిల్లా కలెక్టరు గత రెండేళ్లుగా జిల్లాలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ కలెక్టర్ సేవలను కొనియాడారు..లికలెక్టర్ను అభినందించిన జిల్లా ఎస్పి జిల్లా ఎస్పి. ఎం. రవీంద్రనాద్ బాబు కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్చం అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాకు ప్రజలకు చేసిన సేవల గురించి కొనియాడారు..



## ఉష్ణోగ్రతను నియంత్రించే శక్తి ఒక్క చెట్టుకే ఉంది: ఏవో కాశీ విశ్వనాథ్

**- మొక్కల పెంపకం మానవులకు జీవనాధారం**

**- మానవ జీవితానికి చెట్లే ప్రధానం**

వేటపాలెం(ఒంగోలు) : మానవ జీవితానికి చెట్లే ప్రధానమని, ఉష్ణోగ్రతను నియంత్రించే శక్తి ఒక్క చెట్టుకే ఉందని, సకల జీవరాసులు చెట్లపై ఆధారపడి ఉంటాయని, పూర్వం రైతులు వృక్షాలను ఆధారంగా చేసుకొని, వ్యవసాయం చేసే వారని వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీవిశ్వనాథ్ అన్నారు. జీవ వైవిధ్య మండలి, అటవీశాఖ, ట్రీ పౌండేషన్ ల సంయుక్త నిర్వహణలో, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జీవవైవిధ్యాన్ని పెంపొందించే కార్యక్రమంలో భాగంగా, వేటపాలెం మండలం దేశాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 70 మొక్కలను నాటారు. నీటి కాలుష్యం, గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం మరియు కాలుష్యం కాకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత అందరిపై ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీవిశ్వనాథ్,ట్రీ ఫౌండేషన్ జిల్లా సమన్వయ కర్త ప్రొటెక్ట్ సంస్థ సెక్రటరీ శవనం చంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కనపర్తి మాల్యాద్రి, ఎంపీఇపీవాచ్ఎం. ఎస్.వి.ఆర్ ప్రసాద్, గణిత ఉపాధ్యాయులు సిహెచ్ గోపాలకృష్ణ, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ దోగు పర్తి ఉమామహేశ్వరరావు, తెలుగు టీచర్ ఎన్.వెంకటేశ్వర్లు, ప్రో యాక్టివ్ స్టూడెంట్స్ మరియు అగ్రికల్చర్ ఎంపిఈఒస్ తదితరులు పాల్గొన్నారు.

## చాయ్ క్లబ్ ను ప్రారంభించిన ఆరుణ్ కుమార్



నందిగామజూన్7ప్రజాపాలన: పట్టణంలోని ము న్సిపాలిటీ కార్యాలయంసమీపంలో నూతనంగా ఏ ర్పాటు చేసిన చాయ్ క్లబ్ ను సోమవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మొండితోక అ రుణ్ కుమార్ ప్రారంభించి ,నిర్వాహకులకు శుభాకాం క్షలు తెలిపారు.

## త్రాగునీటి చలివేంద్రమును ఎలా తొలగిస్తారు?:తంగిరాల సౌమ్య

నందిగామజూన్7(ప్రజాపాలనమాటీశవస్థూరు తంగిరాల సౌమ్య సోమవారం ఉదయం తన కా ర్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూనగర పంచాయతీ ఆవరణలో ప్రజా శ్రేయస్సుకై ఏర్పాటు చేసిన త్రాగు నీటి చలివేంద్రమును ఎలా తొలగిస్తా రని అన్నారు.పొట్టకూటి కొరకు చిరు వ్యాపారం చేసే వారి షాపులను తొలగిం చి త్రాగు నీటి కొరకు ఏర్పా టు చేసిన చలివేంద్రం స్థ లాన్ని ప్రైవేటు షాపులు నిర్వహించుటకు ఎలా అను మతులను ఇస్తారని ప్ర శ్నించారు. పట్టణం సి.ఎం రోడ్ ఎదురుగా నందిగామ నగర పంచాయతీ ఆవరణలో గల త్రాగునీటి చలివేం ద్రం ను 2009 లో ప్రజల దాహార్తిని తీర్చుటకై ఏర్పాటు చేయడం జరిగినది.పాదచారులకు, ప్రజలకు త్రా గునీరు కొరకు కూలర్ తో నహా వంపులు ఏర్పాటు చేయడమైనది.పట్టణ, మరియు చుట్టుపక్కల గ్రామా ల నుండి వచ్చే ప్రజలకు మున్సిపల్ సిబ్బందికి ఆ ప్రాంత నివాసులకు మరియు ఇతర ప్రజలందరికీ ఎం తో ఉ



పయోగకరంగా ఉండే విధంగా చల్లని కూలర్ వాటర్ ట్యాంక్ ను దాతల సహకారంతో ఒక గది ఏ ర్పాటు చేసి దానిలో పెట్టడం జరిగినది.కానీ దాన్ని పగలగొట్టి ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పే విధంగా ఎ లా ఏర్పాటు చేస్తారన్నారుమునిసిపల్ కమీషనర్ దీ నిపై వివరణ ఇవ్వాలి.ప్రజా శ్రేయస్సుకై ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చే త్రాగు నీటి చలివేంద్రం గదిని ప్రైవేట్ వ్యక్తులకు వారి స్వార్ధ ప్రయోజనార్ధం ఎలా ఇచ్చారో సమాధానము చెప్పాలి?ఎటువంటి అను మతి పత్రాలను ఆధారం చేసుకొని కమీషనర్, పాల కవర్గం సభ్యులు ఈ నిర్ణయం తీసుకోని ప్రైవేట్ వ్య క్తులకు ఆ స్థలమును కేటాయింపు చేసారో ప్రజావివరణ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.రోడ్ ప్రక్కన పొట్టకూటి కొరకు చిరువ్యాపారం చేసుకొని జీవించే పేద ప్రజానీకాన్ని షాపులు ఖాళీ చేయాలనీ నోటీసు లు ఇచ్చాము అంటూ చర్యలు చేపట్టిన కమీషనర్ గారు ప్రజల దాహార్తిని తీర్చే త్రాగునీటి కూలర్ గదిని ఎలా కూల్చారు.ప్రజల దాహార్తిని తీర్చే త్రాగునీటి కూ లింగ్ చలివేంద్రాన్ని యదాస్థితిలో ఉంచేలా కమీషనర్ గారు మరియు పాలకవర్గం సభ్యులు చర్యలు తీసు కోవాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేసారు.

## శ్రీశక్తి గ్రూప్ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణి



వేటపాలెం, జూన్ 7, ప్రజాపాలన ప్రతినిధి: మండలం పరిధిలోని రామన్నపేట, పందిళ్లపల్లి గ్రామాల్లో కరోనా బాధితులైన 20 కుటుంబాలకు శ్రీశక్తి గ్రూప్ అధినేత డివి మనోహర్ సహకారంతో దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ సంక్షేమ సారధి జగనన్న సంక్షోభంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నరన్నారు. కరోన విపత్కర పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొంటు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ముఖ్యమంత్రి జగనన్న నిలుస్తున్నరన్నారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు సహాయం అందిస్తున్న డివి మనోహర్ కుటుంబానికి ధన్యవాదాలు తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కొలుకుల వెంకటేష్, గుత్తి సుబ్రమణ్యం, బీరక సురేష్, గౌరబత్తుని రామారావు, యలమంద, శివాజీ, శ్రీనివాసరావు, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఐవిఎం అందిస్తున్న సహకారం అభినందనీయం:ఎస్ఐ.సందీప్




చల్లపల్లి,జూన్ 7,(ప్రజాపాలన ప్రతినిధి): పురిటిగడ్డ స్వచ్ఛంద సేవా సంస్థ ఇండి విలేజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఎస్టీలకు నిత్యవసర సరుకులు బియ్యం అందచేశారు.స్థానిక పాత ప్రభుత్వాసుపత్రి ఓపీ సెంటరు స్థలంలో విద్యుత్ సబ్ స్టేషన్ వెనుక స్థలంలో గుడారాలు వేసుకుని జీవిస్తున్న 75 నిరుపేద ఎస్టీ కుటుంబాలకు పది కిలోల బియ్యం నూనె ఐదు రకాల నిత్యవసర సరుకులు తన వంతు సహాయంగా అందచేశారు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ డీ.సందీప్ మాట్లాడుతూ ప్రతినెల గుడారాల్లోని పేదలకు సహాయం అందిస్తున్న ఐవీఎం సురేష్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని) ఐవీఎం ప్రతినిధి వేములపల్లి స్విటిన్ రాస్ పాల్గొన్నారు.

## చంద్రగిరిలో ఆనందయ్య మందు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి



చంద్రగిరి,జూన్7 (ప్రజాపాలన ప్రతినిధి):చంద్రగిరి ప్రజలకు కరోనా రాకుండా ముందస్తు చర్యల నిమిత్తం కృష్ణపట్నం ఆనందయ్య మందును ఉచితంగా పంపిణీ చేయించారు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి.నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఆనందయ్య మందు పంపిణీకి శ్రీకారం చుట్టారు. సోమవారం చంద్రగిరి ముక్కోటి ఆలయం పక్కనే ఉన్న నారాయణి గార్డెన్ లో ఆనందయ్య మందు పంపిణీ చేసే ప్రక్రియను ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడుతూ, మొదటి విడతగా దాదాపు పది వేల కుటుంబాలకు ఈ సంప్రదాయ మందును అందించనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలో మొత్తంగా 1.60 లక్షల కుటుంబాలకు ఆనందయ్య మందును ఉచితంగా అందించనున్నట్లు స్పష్టం చేశారు. కరోనా రాకుండా ప్రివెంటివ్(పి)గా మాత్రమే ఈ మందు దోహదం చేస్తుందన్నారు. శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందించేందుకు కరోనా మన దరి చేరకుండా అడ్డుకుంటుందని తెలిపారు. ఈ మందును ఎప్పుడు, ఎలా వినియోగించాలనే అంశంపై సవివరంగా కరపత్రాన్ని సిద్ధం చేశామన్నారు. ఆకర్షణీయమైన డబ్బాను,100 గ్రాముల ఆనందయ్య కరోనా నివారణ మందు 1/2 స్పూన్ ఉదయం, 1/2 స్పూన్ సాయంత్రం ఏమి తినక ముందు తీసుకోవాలనే సూచికతో స్టిక్కర్ ను అతికించారు. కరోనా బారిన పడకుండా చంద్రగిరి నియోజకవర్గ ప్రజల కోసం నా వంతు బాధ్యతగా ఆనందయ్య మందు తయారీకి సంకల్పించానని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాణాంతకమైన కరోనా రాకుండా ప్రివెంటివ్ గా పనిచేస్తుందన్నారు. ప్రజలు కూడా కరోనా పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

## వ్యాక్సినేషన్ నిమిత్తం సీఎం సహాయనిధికి రూ.5లక్షల చెక్కును అందజేసిన గుడివాడ విశ్వభారతి విద్యాసంస్థలు

**అభినందించిన రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కొడాలి నాని**



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 7: సోమవారం గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని డీఎస్పీ కార్యాలయంలో విశ్వభారతి విద్యాసంస్థల అధినేత పొట్లూరి శ్రీమన్నారాయణ సమకూర్చిన రూ. 5 లక్షల సీఎం సహాయనిధికి చెక్కును మంత్రి కొడాలి నాని చేతుల మీదుగా వైజ్ వుడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ రమణవరపు ప్రణీత్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న వ్యాక్సినేషన్ ప్రక్రియకు తమవంతు సహాయంగా విశ్వభారతి విద్యాసంస్థల అధినేత శ్రీమన్నారాయణ రూ. 5 లక్షల చెక్కును అందజేయడం అభినందనీయమని చెప్పారు. రాష్ట్రంలో 18 ఏళ్ళ వయస్సు నిండిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా వ్యాక్సిన్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందుకు అవసరమైన వ్యాక్సిన్లను సమకూర్చుకునేందుకు గ్లోబల్ టెండర్ల ద్వారా విశ్వ ప్రయత్నాలు చేస్తోందన్నారు. కేంద్రం ఇచ్చే కేటాయింపుల్లోనూ ఇప్పటికే భారీగా కొనుగోలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 125 కోట్లకు పైగా విలువైన వ్యాక్సిన్ డోస్ల కోసం ఆర్డర్ పెట్టడం జరిగిందన్నారు. గుడివాడ డివిజన్లోనూ వ్యాక్సినేషన్ ప్రక్రియ సజావుగా సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు, గుడివాడ డీఎస్పీ ఎన్ సత్యానందం, మాజీ కౌన్సిలర్ పొట్లూరి వెంకట కృష్ణారావు, వైసీపీ నేత పాలడుగు రాంప్రసాద్, విశ్వభారతి విద్యాసంస్థల మేనేజర్ టీపీ రాజు, ఉపాధ్యాయుడు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పై పెనుభారంగా పెంచిన ప్రాపర్టీ ట్యాక్స్ ను వెంటనే తగ్గించాలి:సిపిఐ

జగ్గయ్యపేట7జూన్(ప్రజాపాలన)సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఇంటి,కుళ్ళా యి,శానిటేషన్ పన్నులను తగ్గించాలని జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలో సిపిఐ జగ్గయ్యపేట పట్ట ణ సమితి ఆధ్వర్యంలో మెమరాండం సమర్పిం చా రు.ఈ సందర్భంగా సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్య దర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ కరో నా ప్రభలి ప్రజల ఆర్ధిక పరిస్థితి అస్తవ్యస్తంగా మారిం దని,ఈ తరుణంలో మూలిగే నక్క మీద తాటి కాయ పడటుగా రాష్ట్రప్రభుత్వంపెంచినఇంటి,కుళ్ళాయి,శానిటేషన్ పన్నులను పెంచడం దారుణమని,ఇప్పటికే ప్ర జలకి పనులు లేక ఆర్థిక పరిస్థితి బాగలేకపోతుంటే నిత్యవసర సరుకులు,పెట్రోల్,డీజిల్ ధరలు పెంచడం తో ప్రజల పై పెనుభారాలు ప్రభుత్వం మ్మోపడమే కా కుండా ఇంటి పన్నులను సైతం పెంచడం దారుణమ ని,వెంటనే పెంచిన మున్సిపల్ ప్రాపర్టీ ట్యాక్స్ ను త గ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అంబోజి శివాజీ, పోతుపాక వెంకటేశ్వర్లు, షేక్.అబ్దుల్ కరీం,మాశెట్టి ర మేష్ పాల్గొన్నారు.





# సామ్ తో దిగ్గజ ఓటీటీ చర్చలు జరుపుతోందా..?



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత అక్కినేని ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు ఓటీటీ వరల్డ్ లో కూడా సత్తా చాటుతోంది. తెలుగు డిజిటల్ ఫ్లాట్ ఫార్మ్ 'ఆహా' కోసం 'సామ్ జామ్' అనే టాక్ షో కి హోస్టింగ్ చేసిన సామ్.. పలువురు సెలబ్రిటీలను తనదైన శైలిలో ఇంటర్వ్యూలు చేసి అలరించింది. ఈ క్రమంలో ఇప్పుడు 'ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సమంత. దర్శకద్వయం రాజ్ %డ% డీకే రూపొందించిన ఈ సిరీస్ లో సామ్ 'రాజీ' అనే ఎల్టీటీఈ సభ్యురాలిగా నటించింది. ఇందులో సమంత నటనకు అన్ని వర్గాల ఆడియన్స్ నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ఛాలెంజింగ్ రోల్ లో డీ గ్లామరస్ గా కనిపించిన సామ్.. యాక్షన్ సీన్స్ లోనూ అదరగొట్టింది. 'ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్ తో ఇప్పుడు నేషనల్ వైడ్ క్రేజ్ తెచ్చుకుంది. దీంతో ఇప్పుడు ఆమెతో మరికొన్ని వెబ్ సిరీస్ లు రూపొందించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రముఖ ఓటీటీ సంస్థలు సమంత డేట్స్ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం. ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ కూడా సామ్ తో సంప్రదింపులు జరుతున్నట్లు టాక్ నడుస్తోంది. ఆమె సైడ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే పాన్ ఇండియా స్థాయిలో ఓ వెబ్ సిరీస్ చేయాలని నెట్ ఫ్లిక్స్ ప్లాన్ చేస్తోంది. తెలుగు వెబ్ కంటెంట్ విషయంలో నెట్ ఫ్లిక్స్ పెద్దగా ఆట్టుకోలేకపోయిందనే చెప్పాలి. దిగ్గజ ఓటీటీ నుంచి మొట్టమొదటి తెలుగు ఆంథాలజీ సిరీస్ 'పిట్టకథలు' నిరాశపరిచింది. దీంతో ఇప్పుడు టాలీవుడ్ పాపులర్ స్టార్స్ తో సిరీస్ లు రూపొందించాలని చూస్తోందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పుడు సామ్ తో సంప్రదింపులు జరుపుతున్నారని టాక్ నడుస్తోంది.

# జెర్సీ దర్శకుడు చరణ్ కంటే ముందే దేవరకొండతో?



జెర్సీ చిత్రంతో ఎమోషనల్ డ్రైవ్ ఉన్న కథల్ని నేచురల్ వేలో నడిపించగల సమర్థుడిగా నిరూపించుకున్నాడు గౌతమ్ తిన్ననూరి. ప్రస్తుతం ఈ సినిమాని బాలీవుడ్ లో షాహిద్ కపూర్ లాంటి పెద్ద స్టార్ తో రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ సినిమా పూర్తవ్వకముందే గౌతమ్ తిన్ననూరి రామ్ చరణ్ కి కథ వినిపించారు. ఆ స్క్రిప్ట్ రెడీ అవుతోంది. తదుపరి విజయ్ దేవరకొండకు కూడా స్క్రిప్టు వినిపించేందుకు రెడీ అవుతున్నాడని తెలిసింది. జెర్సీ దర్శకుడితో సినిమాలు చేసేందుకు హీరోలు చాలా ఆసక్తిగానే ఉన్నా వెంట వెంటనే సెట్టవ్వడం లేదు. విజయ్ కి పూర్తి స్క్రిప్టు వినిపించేందుకు అతడు రెడీ అవుతున్నాడట. ప్రస్తుతం దేవరకొండ పాన్ ఇండియా మూవీ లైగర్ లో నటిస్తున్నాడు. ఇది సక్సెసైతే అతడి స్టార్ డమ్ మరో లెవల్ ని టచ్ చేస్తుంది. గౌతమ్ తిన్ననూరి కూడా అటు బాలీవుడ్ జెర్సీతో పాన్ ఇండియా డైరెక్టర్ గానే పాపులరవుతున్నాడు. అందువల్ల ఈ కాంబినేషన్ లో వచ్చేది పాన్ ఇండియా కేటగిరీనే అవుతుంది. తెలుగు-తమిళం-హిందీ మార్కెట్లను దృష్టిలో ఉంచుకుని భారీ ప్రణాళికలతో ఈ సినిమాని తెరకెక్కించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే దేవరకొండ ఫైనల్ స్క్రిప్టు విని ఓకే చేయాల్సి ఉంది.

# సిగరెట్ తాగుతున్న ఫోటో షేర్ చేసిన డార్లింగ్ బ్యూటీ..!



'సిద్ధు ఫ్రమ్ శ్రీకాకుళం' సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ శ్రద్ధా దాస్. 'ఆర్య 2' 'డార్లింగ్' 'నాగవల్లి' 'మొగుడు' 'గుంటూరు టాకీస్' వంటి సినిమాల్లో నటించినా సెకండ్ హీరోయిన్ కే పరిమితయింది. ఈ క్రమంలో బాలీవుడ్ లో అడుగుపెట్టి 'లాహోర్' 'దిల్ తో బచ్చా హై జీ' 'జిద్' 'లక్కీ కాబూతర్' 'గ్రేట్ గ్రాండ్ మస్తీ' వంటి చిత్రాల్లో నటించింది. తెలుగు కన్నడ మలయాళ హిందీ బెంగాలీ చిత్రాన్ని నటించిన శ్రద్ధా కు ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదనే చెప్పాలి. అందాల ఆరబోతకు ఎలాంటి అడ్డు చెప్పకపోయినా అమ్మడికి అదృష్టం కలిసి రాలేదు. కాకపోతే వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోడానికి శ్రద్ధ ప్రయత్నిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే రీసెంటుగా 'ఏక్ మినీ కథ' సినిమాలో మినీ రోల్ లో నటించి మెప్పించింది. ఇక సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే శ్రద్ధాదాస్.. ఎప్పటికప్పుడు గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ నెట్టింట హల్ చల్ చేస్తుంది. హాట్ హాట్ పోజులతో కుర్రకారు మతి పోగొడుతుంది. అయితే తాజాగా సిగరెట్ తాగుతున్న ఓ ఫోటోని పోస్ట్ చేసి షాక్ ఇచ్చింది శ్రద్ధ. ఇన్స్టాగ్రామ్ లో సిగరెట్ కాలుస్తున్న ఫోటోను షేర్ చేసిన శ్రద్ధాదాస్.. ఇది వర్కింగ్ స్టిల్ గా పేర్కొంది. 'ఐరనీ ఏమిటంటే నేను ధూమపానాన్ని ద్వేషిస్తున్నాను. కానీ నటిగా మారినప్పుడు నచ్చకపోయినా సరే అన్నీ చేయాల్సిందే' అని శ్రద్ధగా పోస్ట్ పెట్టింది. పొగతాడం ఆరోగ్యానికి హానికారం అంటూ ఓ క్యాప్షన్ ను కూడా జోడించింది. అయితే ఇది నిజంగా సిగరెట్ యేనా లేదా డమ్మీనా అని ఓ నెటిజన్ ప్రశ్నించగా.. 'లేదు. ఇది నిజం సిగరెట్' అని రిప్లై ఇచ్చింది. నిజానికి శ్రద్ధాదాస్ నటించిన చాలా వరకు సినిమాల్లో ఆమె పాత్ర ప్రకారం పొగ త్రాగుతూనే కనిపిస్తుంది. ఇకపోతే ప్రస్తుతం కన్నడలో 'కోటిగొబ్బ 3' చిత్రంలో నటిస్తున్న శ్రద్ధాదాస్.. తెలుగులో 'అర్థం' 'నిరీక్షణ' వంటి సినిమాల్లో నటిస్తోంది.

# 'రాధే శ్యామ్' కు భారీ ఓటీటీ ఆఫర్.. నిర్మాతలు టెంప్ట్ అవుతారా..?



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ "రాధే శ్యామ్". 1960ల నాటి బ్యాక్ డ్రాప్ లో పీరియాడికల్ లవ్ డ్రామాగా రాధాకృష్ణ కుమార్ ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నాడు. కృష్ణంరాజు సమర్పణలో గోపీకృష్ణ మూవీస్ - యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై ఈ సినిమా రూపొందుతోంది. హిందీలో టీ-సిరీస్ భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ సినిమా షూటింగ్ కేవలం 10 రోజుల మాత్రమే మిగిలివుందని తెలుస్తోంది. షూటింగ్ లకు అనుమతి వచ్చిన వెంటనే పెండింగ్ వర్క్ కంప్లీట్ చేయనున్నారు. ఇకపోతే 'రాధే శ్యామ్' చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా జూలై 30న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇది వరకే ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో చెప్పిన సమయానికి ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం అసాధ్యమనే చెప్పాలి. అయితే ప్రభాస్ సినిమా కోసం ఓటీటీ ఫ్లాట్ ఫార్మ్ పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ సినిమాల మార్కెట్ ను దృష్టిలో పెట్టుకొని.. ప్రముఖ ఓటీటీ అమెజాన్ ప్రైమ్ భారీ ఆఫర్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. 'రాధే శ్యామ్' సినిమాకి దాదాపు రూ. 400 కోట్ల భారీ డీల్ ఆఫర్ చేస్తున్నట్లు ఓటీటీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ప్రస్తుతం ఈ విషయమై టీ సిరీస్ - యూవీ క్రియేషన్స్ వారితో చర్చలు జరుగుతున్నాయట. గతంలో కూడా 300 కోట్ల ఆఫర్ తో వచ్చిన ఓటీటీ డీల్ ని మేకర్స్ రిజెక్ట్ చేశారు. 'రాధే శ్యామ్' చిత్రానికి 300 కోట్ల వరకు బడ్జెట్ అవుతున్నట్లు టాక్. మరి ఇప్పుడు అమెజాన్ వారు చెప్తున్న ప్రైజ్ నిజమే అయితే లాభసాటి భేరమనే అనుకోవాలి. మరి నిర్మాతలు థియేట్రికల్ రిలీజ్ కోసం చూస్తారా లేదా ఓటీటీ ఆఫర్ కి టెంప్ట్ అవుతారా అనేది తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే.

# ఈ అన్యాయాన్ని నియంత్రించేది ఎవరు: నిఖిల్

కరోనా, లాక్‌డౌన్ కారణంగా షూటింగ్స్ లేకపోవడంతో ఇంటికే పరిమితమైన నిఖిల్ సేవా కార్యక్రమాలతో బిజీ అయ్యారు. తన బృందంతో కరోనా బాధితులకు సాయం అందిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా ఆస్పత్రి పడకలు, మందులు, ఏ సాయుయం అడిగినా వెంటనే తమ సేవలను అందిస్తున్నారు నిఖిల్. అయితే వైద్యం పేరుతో కొన్ని ఆసుపత్రులు సామాన్యుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్జరీ ఏదైనా సరే.. లక్షల్లోనే బిల్లు ఉంటుందని ఓ ట్వీట్ చేశారు. "నేను ఎంతోమంది ఆస్పత్రి బిల్లులను పరిశీలించగా అందులో చాలామంది రూ.10లక్షలకు పైగా ఉన్నాయి. వాటిని చెల్లించడంలో కొంతమందికి మేము చేతనైనంత సహాయం చేశాం. అయితే ఈ విషయంలో కొన్ని ఆసుపత్రులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. వీటిని నియంత్రించేది ఎవరు?' అని నిఖిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com